


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 215 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 11ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 214 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 11 Friday 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## దేశానికే రోల్ మోడల్‌గా మంగళగిరి
# 100 పడకల ఆసుపత్రి

- ఈ నెల 13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేశ్
- 1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం
- మంగళగిరి ప్రజల దశాబ్దాల కల ఆసుపత్రి నిర్మాణం

పెన్ పవర్ డెస్క్:మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్‌గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేయనున్నారు.

**దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల**



**ఆసుపత్రి నిర్మాణం**
ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా, దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవన నమూనాలు, ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాల కల్పన విషయంలో పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంత

వివరాలు 2లో..

## పోలీసులపై జగన్ మరోసారి
# సంచలన వ్యాఖ్యలు..!

- పోలీసులను ప్రభుత్వం వాచ్‌మెన్ల కంటే ఘోరంగా వాడుకుంటోందన్న జగన్
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈరోజు వైసీపీ నేతలతో జగన్ భేటీ
- ఈ సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు



పెన్ పవర్ డెస్క్:ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత ఇటీవల పోలీసులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. వచ్చేసారి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసుల బట్టలూడదీస్తామని అన్నారు. ఇప్పుడు మరోసారి జగన్ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులను కూటమి ప్రభుత్వం వాచ్‌మెన్ల కంటే ఘోరంగా వాడుకుంటోందని ఆరోపించారు. ఇవాళ ఉమ్మడి కర్నూలు జిల్లాలో జగన్ వైసీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు.

వివరాలు 2లో..

## జిల్లా ఎస్పీ మహిళ అనే విచక్షణ
## కూడా లేకుండా జగన్ మాట్లాడారు



- పోలీసుల బట్టలు ఊడదీస్తానని జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన పురందేశ్వరి
- పోలీసు వ్యవస్థలో 5 వేల మంది మహిళలు ఉన్నారనే విషయాన్ని జగన్ గుర్తించాలని వ్యాఖ్య
- జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్

వివరాలు 2లో..

## ఏపీ సరిహద్దుల్లో మద్యం అమ్మకాలు పెరిగాయి



- మద్యం అమ్మకాలపై 13 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామన్న కొల్లు రవీంద్ర
- వైసీపీ హయాంలో అక్రమ కేసులు పెడుతూ రెచ్చిపోయారని మండిపాటు
- తాను కూడా 44 రోజుల పాటు జైల్లో ఉన్నానని వ్యాఖ్య

వివరాలు 2లో..

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిపై కేసు నమోదు



వివరాలు 2లో..

- తోపుదుర్తిపై కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ ఫిర్యాదు
- రామగిరి పీఎస్ లో తోపుదుర్తిపై కేసు నమోదు
- తోపుదుర్తి రెచ్చగొట్టడంతోనే వైసీపీ కార్యకర్తలు హెలీప్యాడ్ వద్దకు వెళ్లారన్న పోలీసులు



## పరారీలో కాకాణి గోవర్ధన్ రెడ్డి...
## లుకౌట్ నోటీసు జారీ

- క్వార్ట్ అక్రమ మైనింగ్, రవాణా కేసు
- మూడుసార్లు నోటీసులు ఇచ్చినా విచారణకు హాజరుకాని కాకాణి
- దేశం విడిచి వెళ్లకుండా లుకౌట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు

పెన్ పవర్ డెస్క్:క్వార్ట్జ అక్రమ మైనింగ్, అక్రమ రవాణా, భారీ ఎత్తున పేలుడు పదార్థాల వినియోగం వ్యవహారంలో మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ పై కేసు నమోదయింది. రూ. 250 కోట్లకు పైగా విలువ చేసే క్వార్ట్జ, పల్సపర్ ను

వివరాలు 2లో..



## వైయస్ జగన్‌కి భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలం

- బాధ్యతలను విస్మరించి మాజీ సీఎం పర్యటనపై తప్పుడు ప్రచారం
- చట్టాలను ఉల్లంఘించే పోలీసులు మూల్యం చెల్లించుకుంటారు
- మాజీ ఎమ్మెల్యే కొరుముట్ల శ్రీనివాసులు ఆగ్రహం
- తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే కొరుముట్ల శ్రీనివాసులు

పెన్ పవర్ డెస్క్: దేశంలో అత్యంత ప్రజాదరణ ఉన్న నాయకుల్లో ఒకరైన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు పోలీస్ భద్రత కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే కొరుముట్ల శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏర్పాటైన తరువాత నుంచి జెడ్‌ప్లస్ కేటగిరి ఉన్న వైయస్ జగన్ భద్రత పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆయన ఎక్కడ పర్యటించినా వేల సంఖ్యలో అభిమానులు వస్తుంటారని, ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కనీస పోలీస్ బందోబస్త్ కూడా ఏర్పాటు చేయలేదని ధ్వజమెత్తారు.

## వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు..
# ఐటీడీపీ కార్యకర్తపై టీడీపీ వేటు



పెన్ పవర్ డెస్క్:మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ఎవరు మాట్లాడినా సహించేది లేదని తెలుగుదేశం పార్టీ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సతీమణిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పార్టీ కార్యకర్తపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వైఎస్ భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపింది.

మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిని ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పింది. అంతేకాదు, చేబ్రోలు కిరణ్ పై పోలీసులకు ఫిర్యాదు చేయాలని పార్టీ నేతలను అధిష్ఠానం ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు పార్టీ నేతలు ఫిర్యాదు చేయగా.. చేబ్రోలు కిరణ్ పై గుంటూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

## మాజీ మంత్రి కారుమూరి
# నాగేశ్వరరావుపై కేసు నమోదు

- కూటమి నేతలను నరుకుతామంటూ కారుమూరి తీవ్ర వ్యాఖ్యలు
- నగరపాలెం పీఎస్ లో ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు
- విచారణకు రావాలని నోటీసులు ఇస్తామన్న పోలీసులు

పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావు పై పోలీసు కేసు నమోదయింది. ఇటీవల ఏలూరులో నిర్వహించిన

వివరాలు 2లో..





- పోసానిపై సూళ్లూరుపేట పోలీసుల కేసు
- పోసానిపై తదుపరి చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు
- విచారణ అధికారిపై హైకోర్టు సీరియస్

# పోసాని కృష్ణమురళికి ఏపీ హైకోర్టులో ఊరట

పెన్ పవర్ డెస్క్:సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. పోసానిపై సూళ్లూరుపేట పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హైకోర్టులో పోసాని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు పోసానిపై తదుపరి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది.

కేసులో అదనంగా 111 సెక్షన్ తో పాటు మహిళను అసభ్యంగా చిత్రీకరించారంటూ సెక్షన్లు నమోదు చేయడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరించారంటూ విచారణ అధికారి మురళీకృష్ణపై సీరియస్ అయింది. ఈ సెక్షన్లు ఎలా వర్తిస్తాయని ప్రశ్నించింది. మురళీకృష్ణకు ఫామ్ 1 నోటీసు జారీ చేసింది. రిప్లై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.

## ఎడిటర్ వ్యూ

# అమరావతి 2 హైదరాబాద్.. 4 అవర్స్

ఏపీ విషయంలో కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకుంటోం. గతానికి భిన్నంగా తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తోం. రాష్ట్ర విభజన సమయంలో పెండింగ్లో ఉన్న అంశాలకు పరిష్కార మార్గం చూపుతోం. అందులో భాగంగా ఢిల్లీ కేంద్రంగా కీలక నిర్ణయాలకు రూపకల్పన జరుగుతోం. తాజాగా ఏపీ రాజధాని అమరావతి నుంచి తెలంగాణ రాజధాని హైదరాబాద్ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవేకు ఆమోదం లభించిం. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ దూరం తగ్గనుం. దాదాపు నాలుగు గంటల వ్యవధిలోనే గమ్యానికి చేరుకునే అవకాశం ఉం. రాష్ట్ర విభజన జరిగి దాదాపు 11 సంవత్సరాలు అవుతోం. గతంలో ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో చాలా రకాల విభజన సమస్యలకు పరిష్కారం దొరకలేదు. వాటన్నింటికీ ఇప్పుడు మోక్షం కృస్తోంది ఎన్డీఏ ప్రభుత్వం..రాష్ట్ర విభజనసమయంలో చాలా రకాల అంశాలు తెరపైకి వచ్చాయి. ప్రధానంగా రవాణాకు సంబంధించి ప్రాజెక్టులు మంజూరుకు నిర్ణయించారు. కానీ వాటి విషయంలో ఎటువంటి కదక లేకపోయింది. అయితే ఇప్పుడు అమరావతి– హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే కి పచ్చ జెండా ఊపింది కేంద్రం. ఈ మేరకు డిపిఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని హెూం శాఖను ఆదేశించిం. అదేవిధంగా త్వరలో అమరావతి రింగ్ రోడ్డు ప్రక్రియ కూడా ప్రారంభం కానుం. మరోవైపు తెలంగాణలో ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ మొదలైం. బిపిఆర్ కార్యరూపం దాల్చితే.. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య ప్రయాణం కేవలం నాలుగు గంటలు మాత్రమే.అమరావతి రాజధాని విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ వస్తోం. ఇప్పటికే బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయలను కేటాయించిం. మరోవైపు రోడ్డు కం రైల్వే ప్రాజెక్టులకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వస్తోం. ముఖ్యంగా రాజధానిని అనుసంధానం చేస్తూ రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కేంద్రం. మరోవైపు ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటును పరిశీలించాలని పెట్రోలియం శాఖను కేంద్రం ఆదేశించిం. విశాఖ, విజయవాడ, హైదరాబాద్, కర్నూలు క్యారిడార్ల ఏర్పాటును రైల్వే శాఖ పరిశీలించనుం. పలు సమస్యల పరిష్కారానికి పలు శాఖలకు హెూం శాఖ ఆదేశాలు జారీ చేసిం. ఇప్పటికే పెట్రోలియం రంగంలో అవకాశాలు వినియోగించుకోవడంలో ఏపీ ముందంజలో ఉందని కేంద్రం చెబుతోం.. గతంలో రెండు సార్లు ఎన్డీఏ అధికారంలోకి వచ్చిం. 2014లో తొలిసారిగా ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ అధికారంలోకి రాగా.. టిడిపి కీలక భాగస్వామిగా ఉం. ఏపీలో అధికారంలో ఉంది కూడా. అయితే రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అప్పట్లో కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. 2019లో మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చారు. అయితే అప్పట్లో జగన్ ఏపీలో అధికారంలోకి రాగలిగారు. అప్పుడు కూడా రాష్ట్రానికి కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు టిడిపి సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చింది ఎన్డీఏ. ఏపీకి ఎనలేని ప్రాధాన్యం ఇస్తుండడం ఇప్పుడు విశేషం.కీలక రైల్వే ప్రాజెక్టుకు ఆమోదం ఏపీ, తమిళనాడు మధ్య ముఖ్యమైన రైల్వేలైన్కు సంబంధించి కీలక ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిం. రూ.1,332 కోట్లతో తిరుపతి%-%పాకాల%-%కాట్పాడి రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టుకు ఓకే చెప్పిం. రాయలసీమలో ముఖ్యంగా తిరుపతి నుంచి పాకాల చాలా ముఖ్యమైన రైల్వే లైన్గా మారిపోయిం. ఇప్పటికీ అక్కడ సింగిల్ లైన్ ట్రాక్ మాత్రమే ఉండడంతో రవాణాపరంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆ మార్గంలో ప్రయాణించే ప్రజలు. అలాగే ఎక్కువ రైళ్లను నడపడానికి కూడా సింగిల్ ట్రాక్ అనేది ఇబ్బంకరంగా మారిం. అలాగే పాకాల నుంచి కాట్పాడి వెళ్లే లైన్ పరిస్థితి అంతే. ప్రజారవాణా మాత్రమే కాకుండా సరుకు రవాణాకు కూడా ఇది చాలా ముఖ్యమైన లైన్. ఇప్పుడు తిరుపతి నుంచి పాకాల మీదుగా కాట్పాడి వరకు రైల్వే లైన్ డబ్బింగ్ చేయబోతున్నారు. దీనితో ఆ మార్గంలో రైల్వే రవాణాకు సంబంధించిన కష్టాలు తీరబోతున్నాయితిరుపతి నుంచి కాట్పాడి వరకూ డబ్లింగ్ పనులకు ఆమోదం తెలపడంతో ప్రధానమంత్రి మోదీ, రైల్వే మంత్రి వైష్ణవ్కు కృతజ్ఞతలు తెలిపారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహిస్తూ, రైలు–రోడ్డు కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు కేంద్రప్రభుత్వం కీలక అడుగు వేసిందనీ తిరుపతి%-%పాకాల%-%కాట్పాడి రైల్వే లైన్ను డబుల్ ట్రాక్గా అభివృద్ధి చేసేందుకు రూ.1,332 కోట్లతో ప్రాజెక్టుకు కేంద్ర కేనెట్ ఆమోదం తెలిపడం చాలా సంతోషాన్ని కలిగించిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారుఈ లైన్ డ్లంగ్ వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి తిరుపతికి వచ్చే భక్తులకు ప్రయాణం మరింత వేగవంతం, సౌకర్యవంతం కానుందని చెప్పిన మంత్రి అభిప్రాయపడ్డారు. విద్యా, వైద్య అవసరాల కోసం వెల్లూరుకు వెళ్లే ప్రయాణికులకు కూడా గొప్ప వరం కానుందని అన్నారు. ఏడాకి 4 మిలియన్ టన్నుల వరకూ సరుకు రవాణా చేయడానికి ఈ రైల్వే ప్రాజెక్ట్ తోడ్పడనుం. రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్ సిమెంట్, స్టీల్ రంగాలకు మరింత చేయూతనివ్వబోతుందని పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి. ఈ డబ్లింగ్ ప్రాజెక్టు పనులు ప్రారంభమైతే పలు ప్రాంతీయ అభివృద్ధి పనులు వేగం పుంచుకుంటాయని, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఏపీ ప్రభుత్వం భావిస్తోం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు డబుల్ ఇంజన్ పాలన విజయాన్ని ప్రతిబింబిస్తోందని కూటమి నేతలు చెబుతున్నారు.

# దేశానికే రోల్ మోడల్గా మంగళగిరి 100 పడకల ఆసుపత్రి

- మొదటి పేజీ తరువాయి

వాతావరణంలో పనిచేసేలా చూడాలన్నారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలని గడువు విధించారు.

**1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం**

చినకాకాని వద్ద 100 పడకల ఆసుపత్రికి కేటాయించిన 7.35 ఎకరాల్లో 1,15,000 చదరపు అడుగుల్లో అత్యంత విశాలంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నారు. 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధికి రూ.52.20 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం జీ ప్లస్ వన్ విధానంలో ఆసుపత్రిని నిర్మిస్తుండగా భవిష్యత్తులో విస్తరించుకునే అవకాశం ఉంది. ఆసుపత్రిలో మెడికల్, సర్జికల్, ఆర్థో, గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు 3 ఆపరేషన్ థియేటర్లు, డయాలసిస్ సెంటర్, మంత్రి నారా లోకేష్ గారి సూచనల మేరకు తలసేమియా వార్డు, డీ అడిక్షన్ ఓపీ సెంటర్ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**యువగళం హామీని నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్**

యువగళం పాదయాత్రలో భాగంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది అక్టోబర్ 23వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించడంతో మంగళగిరి ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది. తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్తో అంతగా కొట్లాడి మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకొస్తానని ఎన్నికల సమయంలో నారా లోకేశ్ పేర్కొన్నారు. అన్నట్లుగా రాష్ట్రంలోనే మూడో భారీ మెజార్టీ సాధించడంతో మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు.

**మంగళగిరి ప్రజల దశాబ్దాల కల**

1986లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ మంగళగిరిలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించారు. కాలక్రమేణా ఆసుపత్రి నిరాదరణకు గురికావడంతో కేవలం ఓపీ సేవలకు మాత్రమే పరిమితమైంది. అనేక సంవత్సరాలుగా మంగళగిరి ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచాలంటూ ప్రజలు ప్రత్యేక కమిటీలుగా ఏర్పడి డిమాండ్ చేస్తున్నారు. వివిధ సందర్భాల్లో ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని ఎంతోమంది పాలకులకు వినతి పత్రాలు సమర్పించారు. అయినా ఫలితం లేదు. మంత్రి నారా లోకేశ్ రాకతో ఆసుపత్రి కల సాకారం కానుంది. మంగళగిరిలో ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి భవనం శిథిలం కావడం, ఇతర ఇబ్బందుల నేపథ్యంలో ప్రభుత్వ వైద్యశాలను చినకాకానికి మార్చి వైవీసీ క్యాన్సర్ ఆసుపత్రి స్థలాన్ని కేటాయించడం జరిగింది.

**అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా మంగళగిరి**

దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెం.1గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు మొదటి విడతలో మూడువేల మందికి శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో రూ.వెయ్యి కోట్ల ఆస్తిపై శాశ్వత హక్కు కల్పిస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందించేందుకు త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు. వీటితో పాటు చెరువులు, పార్క్లు అభివృద్ధి చేయనున్నారు. కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ భవనాలు నిర్మించనున్నారు. ఎన్నికలకు ముందే మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 26 అభివృద్ధి, సంక్షేమ పథకాలతో నారా లోకేశ్ ప్రజల మనస్సు గెలుచుకున్నారు.

# పరారీలో కాకాణి గోవర్ధన్ రెడ్డి... లుకౌట్ నోటీసు జారీ

- మొదటి పేజీ తరువాయి

విదేశాలకు ఎగుమతి చేశారనే విషయంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు మూడుసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ ఆయన హాజరుకాలేదు. కాకాణి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఆయన క్వాష్ పిటిషన్ ను రెండు వారాలకు వాయిదా వేసింది. ఆయన ఎక్కడున్నారో ఆచూకీ తెలియడం లేదు. కాకాణితో పాటు మరో నలుగురు నిందితులు పరారీలోనే ఉన్నారు. వీరి కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలో ముమ్మరంగా గాలిస్తున్నారు. ఈ క్రమంలో కాకాణి దేశం విడిచి వెళ్లకుండా పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అన్ని ఎయిర్ పోర్టులు, సీ పోర్టులకు సమాచారం అందించారు.

# ఏపీ సరిహద్దుల్లో మద్యం అమ్మకాలు పెరిగాయి

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ లో ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. క్యాష్ అండ్ క్యారీ పద్ధతిలో దాదాపు రూ. లక్ష కోట్ల లావాదేవీలు జరిగాయని చెప్పారు. దీనిపై సీఐడీ విచారణ జరుగుతోందని తెలిపారు. మద్యం నాణ్యతపై 13 రకాల పరీక్షలను 5 ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏపీ సరిహద్దుల్లో మద్యం అమ్మకాలు పెరిగాయని, దీనివల్ల రాష్ట్రానికి మరింత ఆదాయం వస్తోందని తెలిపారు. బెల్టు షాపులపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు.

వైసీపీ హయాంలో అక్రమ కేసులు పెడుతూ రెచ్చిపోయారని... తాను కూడా 44 రోజుల పాటు రాజమండ్రి జైల్లో ఉన్నానని కొల్లు రవీంద్ర తెలిపారు. టీడీపీని ఇబ్బంది పెట్టిన పోలీసులకు ప్రమోషన్లు ఇచ్చారని మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వస్తే కూటమి నేతల తలలు తీస్తామని ఒక మాజీ మంత్రి అన్నారని... అలాంటి వాళ్లపై కచ్చితంగా క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు.

# పోలీసులపై జగన్ మరోసారి సంచలన వ్యాఖ్యలు..!

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలతో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి అన్నీ వర్గాల వారిని మోసం చేశారని దుయ్యబట్టారు. హామీల అమలు, పాలనలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.

కూటమి ప్రభుత్వం ఇప్పటికే రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టినా హామీల అమలు జరగలేదని మండిపడ్డారు. టీడీపీ నేతలు ప్రజల వద్దకు వెళ్లే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రెడ్బుక్ పాలన కొనసాగుతోందని జగన్ ఫైర్ అయ్యారు.

# వైయస్ జగన్కి భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలం

- మొదటి పేజీ తరువాయి

**ఇంకా ఆయనేమన్నారంటే..**

రామగిరి మండలంలో వైయస్ఆర్సీపీ నాయకుడు లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో పాపిరెడ్డిపల్లెకు వెళ్లిన వైయస్ జగన్కి భద్రత కల్పించడంలో ఈ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించింది. ప్రతిపక్ష నాయకుడికి భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించింది. అంతే కాకుండా జగన్ పర్యటనపై హెూంమంత్రి అనిత అహంకారపూరితంగా చేసిన వ్యాఖ్యలను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి. లోపాలను సరిద్దిద్దుకుంటామని కానీ, నిర్లక్ష్యానికి కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కానీ హెూంమంత్రి చెప్పకపోవడం చూస్తుంటే జగన్ భద్రత విషయంలో ప్రభుత్వ వ్యవహారశైలిపై పలు అనుమానాలు కలుగుతున్నాయి. జగన్ను పులివెందుల ఎమ్మెల్యే అని మాట్లాడినంత మాత్రాన ఆయనకున్న ప్రజాదరణను ఏమాత్రం తగ్గించలేరని గుర్తించుకోవాలి. రోజూ ఏదొక మూలన రాష్ట్రంలో మహిళలపై దాడులు జరుగుతున్నా ఈ హెూంమంత్రికి బాధితులను పరామర్శించే తీరిక ఉండదు. వైయస్ జగన్ ప్రజలకు అండగా నిలబడితే ఆయన్ను విమర్శించడానికి మాత్రం మీడియా ముందు వాలిపోతుంటారు. ఈ రాష్ట్రంలో నివాసమే ఉండని వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ కూడా వైయస్ జగన్ గురించి ఆరోపణలు చేయడం విడ్డూరం. పేరులో ఉన్న సత్యం ఆయన మాటల్లో ఏనాడూ కనపడదు. రాజకీయ భిక్ష పెట్టిన జగన్ ని ఉద్దేశించి మాట్లాడే స్థాయికి ఎంపీ కృష్ణదేవరాయలు తెగబడ్డాడు. కేంద్రానికి తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నాడు.

**టీడీపీకి తొత్తుల్లా వ్యవహరిస్తున్నారు**

రామగిరి ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత అనైతికంగా వ్యవహరిస్తే, పరిటాల కుటుంబానికి ఎస్సై సుధాకర్ తొత్తులా వ్యవహరించి వైయస్సార్సీపీ ఎంపీటీసీలపై బెదిరింపులకు దిగాడు. పాపిరెడ్డిపల్లెలో వైయస్సార్సీపీ కార్యకర్తల ఇళ్లపై టీడీపీ కార్యకర్తలు దాడులు చేస్తుంటే వారిపై కేసులు నమోదు చేయకుండా బాధిత కుటుంబాలపైనే కేసులు నమోదు చేసిన నీచంగా వ్యవహరించాడు. రాష్ట్రవ్యాప్తంగా కొంతమంది ఎస్సై సుధాకర్ లాంటి పోలీసులు చట్టాలను ఉల్లంఘించి టీడీపీ నాయకులకు వత్తాసు పలుకుతున్నారు. కూటమి ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను సొంత ప్రైవేటు సైన్యంలా వాడుకుంటూ వైయస్సార్సీపీ నాయకులను వేధింపులకు గురిచేస్తున్నారు. ఎన్నికలు పూర్తయినప్పుడు భయంతో రాష్ట్రం విడిచి వెళ్లిన కుటుంబాలు 10 నెలల తర్వాత కూడా నేటికీ గ్రామాల్లో అడుగు పెట్టలేని భయానక వాతావరణం రాష్ట్రంలో కనిపిస్తోంది.

**రాష్ట్రంలో గాడితప్పిన శాంతిభద్రతలు**

రాష్ట్రంలో శాంతిభద్రతలు అనేవి ఉన్నాయా అనే అనుమానం కలుగుతోంది. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఉంటే రాష్ట్రంలో నడిరోడ్డు మీద హత్యలు, ఇళ్లపైన దాడులు, మహిళలపై అత్యాచారాలు, యాసిడ్ దాడులు, భూ కబ్జాలు జరిగేవా వైయస్సార్సీపీ నాయకుల మీద పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేస్తుంటే ఇప్పటికే అనేకసార్లు పోలీసులకు కోర్టులు మొట్టికాయలు వేసిన దుస్థితి నెలకొంది. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ మీద సీఎం చంద్రబాబు దృష్టిసారించాలి. రాప్తాడు లాంటి ఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాలు ఇకనైనా నెరవేర్చకపోతే దారితప్పిన ఈ శాంతిభదత్రలు మీకే ప్రమాదంగా పరిణమించినా ఆశ్చర్యపోనవసరం లేదు.

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిపై కేసు నమోదు

**పెన్ పవర్ డెస్క్:**రాప్తాడు వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై రామగిరి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. జగన్ పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద చోటుచేసుకున్న తోపులాటలో గాయపడ్డ కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తోపుదుర్తిపై కేసు నమోదు చేశారు. హెలిప్యాడ్ వద్ద ఏర్పాటు చేసిన బ్యారికేడ్లు సరిగా లేవని తోపుదుర్తి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఆయన పట్టించుకోలేదని పోలీసులు చెబుతున్నారు.

హెలిప్యాడ్ నిర్వహణ సరిగా లేదని ప్రకాశ్ రెడ్డికి డీఎస్పీ స్వయంగా చెప్పారని పోలీసులు చెబుతున్నారు. హెలిప్యాడ్ వద్దకు వైసీపీ కార్యకర్తలందరూ వెళ్లాలని తోపుదుర్తి చెప్పారని... ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద డీఎస్పీతో ప్రకాశ్ రెడ్డి వాగ్వాదానికి దిగారని పోలీసులు తెలిపారు. ప్రకాశ్ రెడ్డి రెచ్చగొట్టడంతోనే జగన్ వచ్చినప్పుడు బ్యారికేడ్లను తోసుకుని వైసీపీ కార్యకర్తలు వెళ్లినట్టు పోలీసులు చెబుతున్నారు.

# జిల్లా ఎస్పీ మహిళ అనే విచక్షణ కూడా లేకుండా జగన్ మాట్లాడారు

**పెన్ పవర్ డెస్క్:**రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి పర్యటనలో పోలీసులపై వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులను గుడ్డలు ఊడదీయిస్తానని జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ వ్యాఖ్యలను ఏపీ పోలీసుల అధికారుల సంఘం కూడా తప్పుబట్టింది. జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది.

మరోవైపు జగన్ వ్యాఖ్యలపై ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి విమర్శలు గుప్పించారు. నాలుగో సింహంగా పరిగణించే పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని చెప్పారు. పోలీసులపై జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆమె అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మహిళ అనే విచక్షణ కూడా లేకుండా జగన్ మాట్లాడారని మండిపడ్డారు. పోలీసు వ్యవస్థలో దాదాపు 5 వేల మంది మహిళలు ఉన్నారనే విషయాన్ని జగన్ గుర్తించాలని చెప్పారు. పోలీసులందరినీ కించపరిచేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. పోలీసు వ్యవస్థకి జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# నితీశ్ కుమార్ను ఉపప్రధానిగా చూడాలనుకుంటున్నాను

**ఎన్డీయేకు నితీశ్ చేసిన సేవలు వెలకట్టలేనివన్న అశ్విని కుమార్ చౌబే**

**సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని వ్యాఖ్య**

**ఆయన సేవలను గుర్తించి పదవి ఇవ్వాలని వ్యాఖ్య**

**పెన్ పవర్ డెస్క్:**కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత అశ్వినీ కుమార్ చౌబే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ను ఉప ప్రధానిగా చూడాలని తాను కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్డీయేకు నితీశ్ కుమార్ చేసిన సేవలు వెలకట్టలేనివని, సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి ఉప ప్రధాని పదవిని ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు.



అయితే ఇది తన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేనని, ఒకవేళ అదే జరిగితే బీహార్ రాష్ట్రం నుంచి ఆ పదవికి వెళ్లిన రెండో వ్యక్తి నితీశ్ అవుతారని తెలిపారు.

ఈ ఏడాది చివరలో బీహార్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నితీశ్ కుమార్ మరోసారి పోటీ చేయాలని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం అవసరమైతే మరోసారి కూటమి మారేందుకు ప్రయత్నాలు చేయవచ్చునని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీ కూడా ఆయనను గౌరవంగా పక్కకు పెట్టాలని భావిస్తోందని సమాచారం. నితీశ్ కుమార్ను మరోసారి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించేందుకు బీజేపీ సిద్ధంగా లేదని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కూడా ఇటీవల వ్యాఖ్యానించారు. ఇలాంటి సమయంలో బీజేపీ నేత చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుపై కేసు నమోదు

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ సమావేశంలో కారుమూరి మాట్లాడుతూ... కూటమి నేతలను నరుకుతామంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను పెద్దిరెడ్డి దగ్గరకు వెళ్లానని... కూటమి ప్రభుత్వం ఏం చేసినా కూడా దాన్ని దాటి ప్రజలు వైసీపీకి ఓటు వేస్తారని చెప్పానని తెలిపారు. తమపై కక్ష పెట్టుకోవద్దని టీడీపీ నాయకులు కూడా అడుగుతున్నారని... అది మాత్రం జరగదని... గుంటూరు ఇవతల వాళ్లను ఇంట్లో నుంచి లాగి కొడతామని... గుంటూరు అవతలి వాళ్లను నరికిపారేస్తామని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

కారూమూరి వ్యాఖ్యలపై గుంటూరులోని టీడీపీ నేతలు కనపర్తి శ్రీనివాసరావు, మద్దిరాల మ్యానీ, అడకా శ్రీను ఫిర్యాదు చేశారు. నగరపాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదు మేరకు ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణకు రావాలని కారుమురికి నోటీసులు ఇస్తామని పోలీసులు తెలిపారు.

## 12న తిరుపతిలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు



**తిరుపతి, పెన్ పవర్ 10 ఏప్రిల్ 2025 :** భారతదేశ గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు తిరుపతి పర్యటన ఖరారైనట్లు, పూర్వ ఉపరాష్ట్రపతి కార్యాలయం ఓ ప్రకటనలో తెలియజేసింది. ఏప్రిల్ 12, 13 తేదీల్లో ఆయన తిరుపతిలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

ఏప్రిల్ 12 ఉదయం హైదరాబాద్ నుంచి బయలు దేరి ఉదయం గం. 7.45 ని.లకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకోనున్నారు.

ఉదయం గం. 10-00 ని.లకు రేణిగుంట రోడ్ లోని కచ్ఛపి ఆడిటోరియంలో "ఒకే దేశం - ఒకే ఎన్నిక" సెమినార్ లో ప్రసంగిస్తారు.

సాయంత్రం గం. 5-00 ని.లకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో హాస్టల్ బిల్డింగ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. సాయంత్రం గం. 6-00 ని.లకు జాతీయ సంస్కృత విద్యాలయంలోని ఇండోర్ ఆడిటోరియంలో శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ గారి సంస్మరణ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఏప్రిల్ 13వ తేదీ ఉదయం గం. 8-20 ని.లకు రేణిగుంట విమానాశ్రయం నుంచి హైదరాబాద్ బయలుదేరి వెళతారు.

# పెన్ పవర్

## వై.ఎస్.ఆర్. కడప
## అన్నమయ్య జిల్లా

## పంచాయితీ రాజ్, మున్సిపల్ ఎన్నికల సన్నద్ధం కావాలి

### - ఆం.ప్ర రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సహానీ




**తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్ 10 :** రానున్న సంవత్సరంలో పంచాయితీ రాజ్, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాల్సిన ఆవశ్యకత ఉందని, అందు కొరకు ప్రణాళికా బద్ధంగా మాస్టర్ ట్రైనర్ శిక్షణ, మానవ వనరులు, పోలీస్ బలగాలు, ఎలక్టోరల్ రోల్ తదితర అంశాలపై దృష్టి సారించి, ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రజా స్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహణ జరిగేలా ఉండాలని ఆం.ప్ర రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సహానీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆం.ప్ర సిఈసి కమిషనర్ సహాని మాట్లాడుతూ రానున్న పంచాయితీ రాజ్, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఈవిఎం ల వినియోగంపై పరిశీలిస్తున్నామని, వాటి సాధ్యా సాధ్యలపై అధికారుల సూచనలు సలహాలను ఆహ్వానిస్తూ చర్చించారు. అంతే కాకుండా మాస్టర్ ట్రైనర్ శిక్షణ, భద్రత బలగాలు, మానవ వనరులు, బడ్జెట్ తదితర అంశాలపై ముందస్తు అంచనాలతో ప్రణాళికలు సిద్ధం కావలసి ఉంటుందని ఆం.ప్ర రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సహాని ఐఏఎస్ (రిటైర్డ్) తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఐఏఎస్ (రిటైర్డ్) మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పంచాయితీ, మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత పై ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వారి సూచనలు ఎంతో విలువైనవి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవి మనోహరాచారి, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి, డిప్యూటీ కమిషనర్ తిరుపతి మున్సిపాలిటీ అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన మద్య విధానం ద్వారా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట



**అనంతపురం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 10 :** నూతన మద్య విధానం ద్వారా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం ఉదయం అనంతపురం రూరల్ మండలంలోని సోముల దొడ్డి గ్రామంలో నూతనంగా 11.10 కోట్ల రూపా యలతో నిర్మించిన ఐఎంఎఫ్ఎల్ డిపో గోడౌన్ను రాప్తాడు, అనంతపురం, మడకశిర, సింగనమల ఎమ్మెల్యేలు పరిటాల సునీత దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఎమ్మెస్ రాజు బండారు శ్రావణి, జి.ఏ.డి (పొలిటికల్) & రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా, ఏపీ.ఎస్. బిసి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు డిస్టలరీస్, బ్రేవరీస్ కమిషనర్ నిశాంత్ కుమార్, రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మలతో కలిసి ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ సబ్ కమిటీని వేసుకొని ఆరు రాష్ట్రాలను పరిశీలించి నూతన మద్యం పాలసీని తీసుకొచ్చామన్నారు. తద్వారా ఒకవైపు ప్రజల ఆరోగ్యానికి పెద్దపేట వేస్తూ, నాణ్య మైన మద్యాన్ని సరఫరా చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 29 డిపోలు ఉన్నాయని ,నేడు 11.10 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో 30వ గోడౌన్ ను సాంకేతికతను జోడించి అత్యంత ఆధునికంగా నిర్మించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా 3500 మద్యం దుకాణాల కేటాయింపు చేపట్టామని, మద్యం దుకాణాల కేటాయింపు కోసం 90 వేల దరఖాస్తులు అందాయని, దరఖాస్తుల ఫీజు ద్వారా సుమారు1800 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. గోదాము నుంచి వెళ్లే ప్రతి స్టాకు వాహనాన్ని ట్రాక్ చేస్తున్నామన్నారు. వాహనం గోదాం నుంచి దుకాణం వద్దకు వెళ్లే వరకు పర్యవేక్షణ పెట్టే వ్యవస్థ తెచ్చామన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చే అక్రమ మద్యాన్ని అరికట్టడం ద్వారా రాష్ట్రంలో30 నుండి 40 శాతం అమ్మకాలు పెరిగాయన్నారు. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులను అమలు చేస్తున్నామ న్నారు. మద్యం దుకాణాలు నిర్వహిస్తున్న వారు ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే మొదటిసారి అయితే అయిదు లక్షలు రూపాయలు కాంపౌండ్ను వసూలు చేయడం జరుగుతున్నదని, రెండవసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే ఆషాపుల లైసెన్సు లనురద్దు చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఎక్సైజ్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, సెబ్ ను 70% ఎక్సైజ్ సిబ్బందితో ఏర్పాటు చేసి ఎన్ఫోర్స్మెంట్ లేకుండా చేశారన్నారు. అప్పటివరకు ఉన్న ప్రముఖ బ్రాండ్లను షాపుల్లో ఉంచకుండా కొత్త కొత్త పేర్లతో నాసిరకం మద్యాన్ని సరఫరా చేశారన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక సెబ్ ను రద్దుచేసి పూర్వం లాగానే ఎక్సైజ్ శాఖను ఒకటిగా చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి ఎక్సైజ్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామన్నారు. రాష్ట్రంలో 29 మద్యం తరువాయి 5లో..

### ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు

## రూ.40 లక్షలు పరికరాలను సమకూర్చనున్న కియా

### కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ స్కీం కింద కుదిరిన ఎంవోయూ
### మంత్రి పయ్యావుల కేశవ్‌కి కృతజ్ఞతలు



**అనంతపురం, పెన్ పవర్ ఏప్రిల్ 10 :** రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు & శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో ఉరవకొండ మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు రూ.40 లక్షలు పరికరాలు మంజూరు అయ్యాయి. గురు వారం ఈ విషయమై అనంతపురం నగరంలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఆశ్రఫ్ అలీ, ట్రిపుల్ ఇఇ విభాగాధిపతి వై.సురేష్బాబు, జనరల్ సెక్షన్ శాఖాధిపతి వి.నరసింహారెడ్డి, తదితరులు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు రూ.40 లక్షలు పరికరాలు మంజూరు చేయించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు శ్రీసత్యసాయి జిల్లా పెనుగొండ అయ్యవారిపల్లి వద్ద గల కియా ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ స్కీం కింద 40 లక్షల రూపాయలు విలువగల ప్రయోగశాల పరికరాలు, యంత్రాలను సమకూర్చనుంది. గురువారం కియా కంపెనీలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.ఆశ్రఫ్ అలీ కియా ఇండియా కంపెనీ ప్రతినిధులతో కంపెనీ ఉన్నత సలహాదారుడు యోన్గిల్ మా, సి.ఎస్.ఆర్ అధికార ప్రతినిధులు జి.రవిశంకర్ రెడ్డి, పి.వీరేంద్ర సమక్షంలో ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె. ఆశ్రఫ్ అలీ, ట్రిపుల్ ఇఇ విభాగాధిపతి వై.సురేష్బాబు, జనరల్ సెక్షన్ శాఖాధిపతి వి.నరసింహారెడ్డి తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో పాలిటెక్నిక్ కళాశాలకు విలువైన ప్రయోగశాల పరికరాలు, యంత్రాలు సమకూరనున్నాయన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కియా కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం చంద్రబాబుకు వాకాటి వారి వివాహ ఆహ్వానం



**సూళ్లూరుపేట, పెన్ పవర్ ప్రతినిధి, ఏప్రిల్ 10 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి లక్ష్మీ గీతా దంపతులు తమ కుమార్తె వివాహ మహోత్సవానికి విచ్చేయాలని కోరుతూ పెండ్లి పత్రిక అందజేశారు. ఉండవల్లి లోని సీఎం చంద్రబాబు నివాసంలో వారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందించి, ఈనెల 23వ తేదీ హైదరాబాదులో జరుగనున్న తమ కుమార్తె వివాహానికి విచ్చేయాలని చంద్రబాబుకు వివాహ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందించారు.

## ఇంజనీరింగ్ సెక్టార్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఏప్రిల్ 10 :** ఇంజనీరింగ్ సెక్టార్‌కు సంబంధించి అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంజనీరింగ్ సెక్టార్ కు సంబంధించిన రోడ్లు భవనాలు, బ్రిడ్జిలు, హైవేలు, వాటర్ ట్యాంకులు, స్కూల్ భవనాలు మరుగుదొడ్లు, తదితర అంశాలపై ఎస్ఈలు, ఈఈలు, డిఈలు, తదితరులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ పిఆర్ జహీర్ అస్లాం, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ మురళీధర్ శర్మ, ఏపీ ఎస్ ఎమ్ ఐ డి సి ఈ ఈ శ్రీనివాస నాయుడు, ఏఎంసీ ఎస్సీ చంద్రశేఖర్, పీహెచ్ఈఈ ఆదినారాయణ, సర్వ శిక్ష అభియాన్ ఈఈ శంకరయ్య,ఎస్పీడీసీఎల్, ఎన్‌హెచ్ హైవే (ఆర్ అండ్ బి), హెచ్‌సిఎల్ హెచ్ఎన్ఎస్ఎస్, హౌసింగ్, ఈ డబ్ల్యూ ఐడిసి శాఖల ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను తనిఖీ చేసిన రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ చిత్త విజయ ప్రతాపరెడ్డి



**నంద్యాల పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 10 :** గత రెండు రోజులనుండి (09.04.2025 మరియు 10.04.2025 తేదీలలో) బనగానపల్లె పట్టణం లోని కస్తూర్బా బాలికల ఉర్దూ రెసిడెన్షియల్ పాఠశా లలోని వంటశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ చిత్త విజయ ప్రతాపరెడ్డి తనిఖీ చేశారు. మెనూను పరిశీలించారు. మరియు ఎస్సీ బాలికల వసతి గృహం, బి.సి బాలికల వసతి గృహాలను తనిఖీ చేసి కూరగాయలు, బియ్యం, కంది పప్పు తదితర వస్తువుల నాణ్యతను పరిశీలించారు. అలాగే హాస్టల్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు, మరమత్తు పనులను పరిశీలించారు. మరియు నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్ లోని మోడల్ స్కూల్ ను తనిఖీ చేసి భోజనం యొక్క నాణ్యతను పరిశీలించి నియమ నిభందనల ప్రకారం విధ్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అంధించాలని సంబందిత ప్రిన్సిపాల్‌కు సూచించడమైనది. అదే విధంగా నంద్యాల పట్టణంలోని దేవనగర్ లో వున్న ఎస్సీ హాస్టల్ -1 ను సందర్శించి తనిఖీ చేసి భోజన నాణ్యత మరియు మెనూను సక్రమంగా పాటిస్తున్నారా అని హాస్టల్ నందలి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బనగానపల్లె నియోజకవర్గం మరియు నంద్యాల పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలను తనిఖీ చేసి కూరగాయలు, బియ్యం, కంది పప్పు తదితర వస్తువుల నాణ్యతను పరిశీలించారు. తదుపరి ఆయన మాట్లాడుతూ వసతి గృహాలలో మెనూ విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా 9490551117 అనే నెంబరుకు వాట్సాప్ చేసి సమాచారం అందజేయాలని సూచించడమైనది. నాణ్య మైన భోజనం అందించి మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సంబంధిత అధికారులను కోరడమైనది. ఆయన వెంట సివిల్ సప్లై అధికారులు, ఇన్‌ఛార్జ్ డిఎస్‌ఓ బి. రాజు, ఏఎస్ఓ జె. రవి బాబు, ఉప-తహశీల్దార్ కె.యల్.వి.ప్రసాద్ రావు మరియు లీగల్ మెట్రోలజీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలి

### - పరిశుభ్రతను పాటించాలి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పెన్ పవర్ ఏప్రిల్ 10 :** విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆకాంక్షించారు. గురువారం సి.బెళగల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ విద్యార్థినులతో సంభాషించారు.. స్నాక్స్ ఏమిచ్చారు , భోజనం రుచిగా ఉంటోందా, మీలో ఎంతమంది ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో స్థిరపడాలనుకుంటున్నారు, ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు....బాగా చదువుకోవాలని, ఉన్నత స్థానానికి చేరుకోవాలని, తల్లిదండ్రులకు అండగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.. తరగతి గదుల్లో పుస్తకాలు అస్తవ్యస్థంగా ఉండడంతో, ఒకచోటకు చేర్చి తరగతి గదులను శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ క్లాస్ టీచర్ ను ఆదేశించారు. అదే విధంగా భోజనాలకు సంబంధించిన మెనూ ను తరగతి గదుల బయట ప్రదర్శించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.. తరగతి గదుల్లో వెలుతురు బాగా ఉండేలా చూసుకోవాలని, ఫ్యాన్ లను మరమ్మతులు వెంటనే చేయించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ వంట గదిని పరిశీలించారు.. మెనూ ప్రకారమే ఆహార పదార్థాలను చేస్తున్నారా? గ్యాస్ పొయ్యి ఉపయోగిస్తున్నారా ? నెలకి ఎన్ని సిలిండర్లు ఉపయోగిస్తున్నారు అని కలెక్టర్ వంట చేసే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు...మెనూ ప్రకారం భోజనం అందించాలని కలెక్టర్ సూచించారు. అయోడిన్ సాల్ట్ ఉపయోగించకుండా రాక్ సాల్ట్ ను ఉపయోగిస్తూ ఉండడాన్ని గమనించి ఎందుకు రాక్ సాల్ట్ ఉపయోగిస్తున్నారని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆరా తీశారు.. ఉపాధ్యాయులు స్పందిస్తూ కాంట్రాక్టర్ లు ఇదే ఇస్తున్నారని కలెక్టర్ కి వివరించగా, అయోడిన్ సాల్ట్ ను మాత్రమే ఇవ్వాలని, ప్రస్తుతం ఇస్తున్న సాల్ట్ ను టెస్ట్ చేయించాలని కలెక్టర్ కర్నూల్ ఆర్డీఓ ను ఆదేశించారు. విద్యాలయానికి ఎంట్రీ అయ్యే వద్ద మెట్లు పగిలిపోయి ఉన్నాయని, వాటిని మరమ్మతులు చేయించకుండా అలాగే ఉంటే పిల్లలు కింద పడే అవకాశం ఉందని, వెంటనే ఎంట్రీ వద్ద మెట్లను మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.. అదే విధంగా పాఠశాల ఆవరణంలో ఉన్న బోర్ ఉన్న ప్రదేశంలో పరిశుభ్రత లేదని, పరిశుభ్రతను పాటించాలని కలెక్టర్ ఆదేశించారు..అదే విధంగా స్కూల్ కు వెళ్ళే రోడ్ మట్టి రోడ్డు కావడంతో, రోడ్డు మంజూరు చేస్తామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సి. బెళగల్ ఎంపిడిఓ రాణమ్మ, తదితరులు పాల్గొన్నారు.





### రాష్ట్ర జి.ఏ.డి (పొలిటికల్) & రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనాకు ఘన స్వాగతం




**అనంతపురం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 10 :** అనంతపురం పర్యటనలో భాగంగా గురువారం జిల్లాకు విచ్చేసిన జి.ఏ.డి (పొలిటికల్) & రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనాకి అనంతపురంలోని సప్తగిరి సర్కిల్‌లో ఉన్న అలెగ్జాండర్ హెూటల్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చంలను అందించిన ఏపీ.ఎస్.బిసి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డిస్టర్లరీస్, బ్రెవేరీస్ కమిషనర్ నిశాంత్ కుమార్, రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

### పక్కృతి వ్యవసాయం చేయండి

## ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినండి



**సోమల/పెన్ పవర్/ఏప్రిల్ 10 :** ప్రకృతి వ్యవసాయం చేసి ఆరోగ్యమైన ఆహారాన్ని తినాలని ఏపీఎం శివ కోరారు. సోమల వెలుగు కార్యాలయంలో గురువారం వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారం తినాలంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా పెరటితోటలు వేసుకుని అందరు కూరగాయలు, ఆకుకూరలు పండించి తినాలి అన్నారు. అందరు రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాలని తెలిపారు పెరటి తోటలు పెంచడం వల్ల లాభాలు గురించి, కేమికల్ ఎక్కువ వాడడం వలన భూమి ఎలా బండ బారిపోయింది దానికి పరిష్కారం ఏమి అనే విషయాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కె, ఐసిఆర్ పిలు, ఎంఎస్ఓబిఎస్, వివోఎస్, విఓఓబిలు, రైతులు పాల్గొన్నారు.

### 16వ ఆర్థిక కమిషన్ రెండు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు

#### జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్ 10 :** 16వ ఆర్థిక కమిషన్ ఈ నెల 17, 18 రెండు రోజులు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పక్కాగా ఉండాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు 16వ ఆర్థిక కమిషన్ పర్యటన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 16వ ఆర్థిక కమిషన్ రెండు రోజులు పర్యటించనున్నారని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని తెలిపారు. 17 వ తేది ఉదయం 11 గంటలకు ఆర్థిక కమిషన్ 15 మంది డెలిగేట్స్ తిరుపతి ఎయిర్పోర్ట్ కు చేరుకోనున్నారని, ప్రోటోకాల్, బందోబస్తు, సెక్యూరిటీ పగడ్బందీగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్)రవి మనోహర చారి, డిఆర్ఓ నరసింహులు, జడ్పీ సీఈవో రవి కుమార్ నాయుడు, సిపిఓ ప్రేమచంద్ తదితరులు పాల్గొన్నారు.

### రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మైనార్టీ సెల్ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 10 :** పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మైనార్టీ సెల్ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వి.ఖాదర్ బాషా, తిరుపతి జిల్లా వాక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన్ షేక్ సిరాజ్ భాష, మరియు రాష్ట్ర మైనార్టీ సెల్ వైయస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ రఫీ, మరియు చంద్రగిరి నియోజకవర్గ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు కరీముల్లా వలి కలిశారు.

### గంగమాంబపురం గ్రామాన్ని సందర్శించిన ఎస్పీ మణికంఠ చందోల్



**కార్వేటినగరం/పెన్‌పవర్ ఏప్రిల్ 10 :** కార్వేటినగరం మండలం, గంగమాంబపురం గ్రామంలో గత కొద్ది కాలంగా కొనసాగుతున్న భూ వివాదాల నేపథ్యంలో, జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు స్వయంగా గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. గంగమాంబపురం గ్రామంలో గత కొంత కాలంగా భూమికి సంబంధించిన వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో, జిల్లా ఎస్పీ స్వయంగా గ్రామాన్ని రెవెన్యూ అధికారుల సమక్షంలో సందర్శించి, అక్కడి భూ వివాదానికి సంబంధించి పరిస్థితులను సమీక్షించారు.రెవెన్యు మరియు పోలీసు అధికారులు సిద్దం చేసిన నివేదికలను పరిశీలించిన ఎస్పీ నివేదికల ప్రకారం న్యాయం చేస్తామని, అక్కడ ఎటువంటి ఘర్షణలకు తావులేకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమిస్తే వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో ఎవరికైన భూ సమస్యలు ఉంటే సోమవారం జిల్లా పోలీసు కార్యాలయము నందు జరిగే ప్రజా సమస్యల ఫిర్యాదు కార్యక్రమానికి వచ్చి ఎస్పీ గారికి ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగిరి డిఎస్పి సయ్యద్ అహ్మద్ అజీజ్, సిఐ హనుమంతప్ప సిబ్బంది పాల్గొన్నారు.

# మోహినీ అలంకారంలో జగన్మోహనుడు







**ఒంటిమిట్ట పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 10 :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు గురువారం ఉదయం మోహినీ అలంకారంలో రాములవారు జగన్మోహనాకారుడిగా దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటలకు స్వామివారి ఊరేగింపు వైభవంగా ప్రారంభమైంది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. మోహినీ అవతార వృత్తాంతం భాగవతంలో రమణీయంగా వర్ణింపబడింది. దేవతలు, రాక్షసులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మధిస్తారు. చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుంది. దానిని పంచుకోవడంలో కలహం ఏర్పడుతుంది. ఆ కలహాన్ని నివా రించి, దేవతలకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరిస్తాడు. తనకు భక్తులు కానివారు ఆ మాయలో ఉంటారనీ తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ ఈ మోహినీ రూపంలో రాములవారు ప్రకటిస్తున్నారు. వాహన సేవలో ఆలయ డెప్యూటీ ఈఓ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.






## తిరగబడ్డ పెళ్లకూరు మండల వైసీపీ నాయకులు

### వైసిపి నాయకులపై దుష్ప్రచారం ఆపి పాలన సాగించండి : కామి రెడ్డి సత్యనారాయణరెడ్డి



**పెళ్లకూరు, పెన్ పవర్ ప్రతినిధి, ఏప్రిల్ 10 :** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పెళ్లకూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగరాజుకు రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి సోషల్ మీడియాలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై జరిగే అసభ్య పదజాలంతో పోస్టర్లపై ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 9 నెలల్ల పాలనలో గతంలో వైసీపీ పరిపాలనలో సోషల్ మీడియాలో వచ్చిన వాటిపై న్యాయంగా కేసు పెట్టడం సమంజసం రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా, మంత్రి అయినా, సామాన్య పౌరునికి అయినా న్యాయం చేయడం రాష్ట్ర పోలీస్ శాఖ బాధ్యత కానీ లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా ఖండించడం వారి బాధ్యత అని తెలియజేశారు. సాక్షాత్తు మాజీ ముఖ్యమంత్రిని అనేక రకాలుగా చిత్రహింసలకు గురి చేస్తూ సోషల్ మీడియాలో వల్గర్ గా ఒక ప్రజా ప్రతినిధి ఒంటి చేత్తో పార్టీ పెట్టి ఆనాడు సోనియాగాంధీని, కాంగ్రెస్ పార్టీని, తెలుగుదేశం పార్టీని ఎదిరించి సొంతంగా పార్టీ పెట్టి ఐదు లక్షల 75 వేల ఓట్లతో దేశంలోనే అత్యధిక ఓట్లతో పార్టీని గెలిపించిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి 3670 కిలోమీటర్లు పాదయాత్ర చేసి చరిత్ర సృష్టించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి ఓడిపోయిన రాష్ట్రంలో 40% ఓటు బ్యాంక్ కలిగిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు. అందరూ కలిసి కూటమిగా ఏర్పడికలబోలు మాటలు చెప్పి అధికారం లోకి వచ్చి సూపర్ సిక్స్ పథకాలు గాలికి వదిలేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రజల దృష్టిలో వైసిపి నాయకులను చెడ్డవారుగా ఏర్పరుస్తున్న నాయకులు కూటమి నాయకులు ఇప్పటికైనా ప్రజలపై దృష్టి పెట్టి పథకాలు అమలు చేసి నిరూపించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ ఓబ్బు వెంకటరత్నం, రమణారెడ్డి, యాళ్లు మోహన్, సాగి జితేంద్ర, వైస్ ఎంపీపీ రఘు రెడ్డి, హరిబాబు వీర కుమార్, అట్ల కిష్టయ్య, అశోక్, చక్రపాణి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీ సర్వే లో లోపాలు లేకుండా సమగ్రంగా.. : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, పెన్ పవర్ ఏప్రిల్ 10 :** పైలెట్ గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వేలో లోపాలు లేకుండా సమగ్రంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సర్వే, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం రీసర్వే పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపికైన సి.బెలగల్ మండల కేంద్రంలోని సి.బెలగల్ గ్రామ పొలాల్లో జరుగుతున్న రీ సర్వే పని తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే కి సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ పనులు పూర్తి చేశారా? లేదా? అని కలెక్టర్ ఏడి, సర్వేని అడిగి తెలుసుకున్నారు.. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రీ సర్వే పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రోవర్ ద్వారా తీసుకున్న కో ఆర్డినేట్ పాయింట్స్ ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అక్కడే ఉన్న పొలం రైతులు మల్లకొల్లు, లింగన్న ల తో కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే నిర్వహించేటప్పుడు ముందుగా నోటీసులు ఇచ్చారా?? కొలతలు వేసే సమయంలో మీరు ఉన్నారా? ఏమైనా ఇబ్బందులు కలిగాయా అని కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు... పొలంలో పంట ఏం వేశారు? ఎకరానికి ఎంత పెట్టుబడి పెట్టారు? ఎకరానికి ఎంత దిగుబడి వచ్చింది? లాభం ఎంత వచ్చిందనే విషయాలను కలెక్టర్ రైతులను ఆరా తీశారు? ఉల్లి పంట వేయడం జరిగిందని ఈసారి ఉల్లి పంటకి ధర బాగున్నప్పటికీ, నీటి నాణ్యత సరిగా లేకపోవడంతో అనుకున్న స్థాయిలో చేతికి పంట రాలేదని కలెక్టర్ కి రైతులు వివరించారు.... పంట దిగుబడి ఎందుకు తక్కువగా వస్తుంది, నీరు పొలాలకు ఎందుకు సరిగ్గా ఉపయోగకరంగా లేదు అనే విషయాలను తెలుసుకునేందుకు నీటిని, సాయిల్ ను చెక్ చేయించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సి.బెలగల్ ఎంపిడిఓ రాణమ్మ, సర్వే ఏడి మునికన్నన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర అయోధ్య "ఏకశిలానగరం- ఆకట్టుకునేలా విద్యుత్ దీపాలంకరణలు





**ఒంటిమిట్ట పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 10 :** గ్యాలరీలలో 350 ఎయిర్ కూలర్‌లు ఏర్పాటు వజ్ర కిరీటం, త్రీ డైమెన్షనల్ వేంకటేశ్వరుడు కల్యాణం కోసం 23 ఎల్ ఈడి స్క్రీన్‌లు ఒంటిమిట్ట కోదండ రామాలయం ప్రాంగణం మొత్తం రంగురంగుల విద్యుత్ దీపాలతో "ఒంటిమిట్టకు తరలివచ్చిన అయోధ్య" అన్నట్టు శోభను సంతరించుకుంది. ఏకశిలా నగరంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా టీటీడీ ఎలక్ట్రికల్, గార్డెన్ విభాగాలు చేపట్టిన పుష్పాలంకరణ, విద్యుత్ దీపాలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

ఆలయ సముదాయం, కల్యాణ వేదిక వద్ద అద్భుతమైన ట్రస్ లైటింగ్‌తో ఏర్పాటు చేశారు. దేవాలయం, కల్యాణ వేదికలను కలుపుతూ రహదారుల వద్ద వివిధ దేవతామూర్తులతో కూడిన 10 పెద్ద, 30 చిన్న విద్యుత్ కటౌట్లు ఏర్పాటు చేశారు. ఇందులో లక్ష్మీ వెంకటేశ్వర, సీతా రామ, శ్రీరామ పట్టాభిషేకం, మహా విష్ణువు, విశ్వరూపం, దశావతారాలు వంటి పెద్ద కటౌట్లు ఉన్నాయి. అదేవిధంగా అష్టలక్ష్ములు తుంబురుడు అన్నమాచార్యులు వంటి చిన్న కటౌట్లు ఏర్పాటు చేశారు. గోపురం దీపాలంకరణ, ప్రాకారం చుట్టుపక్కల దీపాలంకరణ, శ్రీవేంకటేశ్వర స్వామి త్రీ డైమెన్షనల్ దీపాలంకరణ, ఆలయం వద్ద ఒకటి, కల్యాణ వేదిక వద్ద మరొకటి విద్యుత్ డైమండ్ కిరీటాల నమూనా భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. దాదాపు 100 మంది కార్మికులు ఈ విద్యుత్ అలంకారాలను తయారు చేయడానికి నెల రోజుల పాటు రాత్రింబవళ్ళు శ్రమించారు. ఏప్రిల్ 11న సాయంత్రం 6:30 గంటల నుంచి 8:30 గంటల వరకు సీతా రామ కల్యాణాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా ప్రధాన ఆలయానికి సమీపంలో రెండు మరియు కల్యాణ వేదిక లోపల, చుట్టుపక్కల 23 ఎల్ఈడి స్క్రీన్‌లు సిద్ధంగా ఉన్నాయి. అత్యుత్తమ ఆడియో కోసం, లైన్ అర్రే సౌండ్ మెకానిజంతో రేడియో మరియు బ్రాడ్ కాస్టింగ్ ఏర్పాటు చేయబడింది. భక్తులకు వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించి చల్లగా ఉంచడానికి దాదాపు 350 ఎయిర్ కూలర్లు ఏర్పాటు చేశారు. కల్యాణ వేదిక ప్రధాన వేదికపై కూడా ఏసీ, ఎయిర్ కూలర్లు ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లను ఎస్ఈ ఎలక్ట్రికల్ శ్రీ వెంకటేశ్వరులు ప్రత్యక్ష పర్యవేక్షణలో డీఈలు రవిశంకర్ రెడ్డి, సరస్వతి ఆధ్వర్యంలో డెప్యూటీ ఈఈ శ్రీ వెంకటరత్నం, ఏఈ శ్రీ రాజేష్, శ్రీ దొరైరాజ్ మరియు వారి బృందం ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్లో కోతుల బెడద



**శ్రీ కాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 10 :** శ్రీకాళహస్తిలోని రైల్వే స్టేషన్లో కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. రైల్వే ప్లాట్ ఫామ్పైకి రావాలంటేనే భయపడవలసిన దుస్థితి ఏర్పడుతుంది. ఓ ప్రయాణికుడు మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి వివిధ ప్రాంతాల నుండి నుంచి ప్రజలు రైలు మార్గం ద్వారా విచ్చేస్తుంటారు. ఈ క్రమంలో రైల్వే అధికారులు కోతుల కట్టడీకి చర్యలు చేపట్టాలని కోరారు.

### ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి

## రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలి



**శ్రీకాళహస్తి/పెన్ పవర్/ఏప్రిల్ 10 :** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జేజీ శేఖర్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా గురువారం స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజ్ వద్ద ఎన్ఎంయు నేతలు నిరసన తెలిపారు. సర్కులర్ 1/19ను యధావిధిగా అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మెరుగైన ఈహెచ్ఎస్ విధానాన్ని అమలు చేయడంతో పాటు మెడికల్ లీవ్ కమిటేషన్ ప్రాతిపదికన ప్రతి నెల జీతం ఇవ్వాలని సూచించారు. మహిళా కండక్టర్ లకు చైల్డ్ కేర్ లీవ్ ఇచ్చి న్యాయం చెయ్యాలనీ, అక్రమ సస్పెన్షన్లను ఆపాలని తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా నిలిచిపోయిన ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలనీ, శ్రీకాళహస్తి డిపో పరిధిలో కండక్టర్, డ్రైవర్ల కోసం విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రీజినల్ నాయకులు వైడీ కుమార్, జోనల్ నాయకులు ఎల్వీకే రావు, మురళి, శివ కుమార్, ఎమ్మెస్ మణ్యం తదితరులు పాల్గొన్నారు.

### మహతిలో మహాత్మ జ్యోతి బాపూలే జయంతి వేడుకలు



**తిరుపతి పెన్ పవర్ ఏప్రిల్ 10 :** మహాత్మ జ్యోతి బాపూలే 198వ జయంతి వేడుకలు శుక్రవారం ఉదయం 10 గం.లకు తిరుపతి మహతి ఆడిటోరియంలో వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులు ఉపన్యసించనున్నారు. క్విజ్/ వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహు మతులు ప్రధానం చేయనున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి.

### రాజు నగర్ ఎస్టి కాలనీకి నీటి సౌకర్యం కల్పించాలి

#### అధికారులని ఆదేశించిన బొజ్జల



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 10 :** శ్రీకాళహస్తి పట్టణం లోని రాజీవ్ నగర్ కాలనీ యందు గల ఎస్టి కాలనీ నందు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిసి కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు వాటర్ పైపులైను ఏర్పాటు చేసి ఆ కాలనీవాసులకు నీళ్ల సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతున్నది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ మాట్లాడుతూ గత రెండు నెలలకు ముందు రాజీవ్ నగర్ నందు రెండు బోర్లు కూడా వేయడం జరిగిందని తొందర్లో రాజీవ్ నగర్ నందు మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ, శేఖర్, రాజీవ్ నగర్ కాలనీ వీఆర్వో రాజీవ్ నగర్ వాసులు గురవయ్య, సురేష్, అమరావతిమ్మ, తులసమ్మ, అరుణ్, శివ, చెంచయ్య, రమేష్, ఎస్టి కాలనీవాసులు పాల్గొన్నారు.

## నూతన మద్య విధానం ద్వారా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట





**(3వ పేజీ తరువాయి)** డిపోలు ఉండగా వైసీపీ ప్రభుత్వంలో 10 మద్యం డిపోల ఆదాయాన్ని తాకట్టు పెట్టి 23 వేల కోట్ల రుణం తీసుకున్నారన్నారు. గత ప్రభుత్వంలోజరిగిన మద్యం కొనుగోళ్ల అక్రమాలన్నీ వెలికి తీస్తున్నామని, మద్యం అక్రమాలను నిగ్గుతేల్చడానికి సిట్ ను ఏర్పాటు చేశామని, మద్యం స్కాం లో బాధ్యులైన వారు ఎవరూ తప్పించుకోలేరని వారందరిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్కప్రజా ప్రతినిధి పై అక్రమ కేసులు పెట్టడం, దాడులు చేయడం జరిగిందన్నారు. మొన్న రాప్తాడు నియోజకవర్గానికి వచ్చి కుటుంబ కలహాలతో జరిగిన హత్యను రాజకీయం చేయడానికి డబ్బులు ఇచ్చి జనాలను పోగుచేసి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలను చేస్తున్నారని దీనిని ప్రజలందరూ గమనించాలన్నారు. గతంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటిపై, తెలుగుదేశం కార్యాలయంపై దాడి చేసిన వారికి ప్రమోషన్స్ ఇస్తూ మంత్రి పదవులను ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తున్నదని,ఏ రాష్ట్రంలో లేని విధంగా 4000 రూపాయల పింఛన్ ఇస్తున్నదని,సంవత్సరానికి 33 వేల కోట్ల రూపాయలు, ప్రతి నెల 64 లక్షల పింఛన్లు ఇస్తున్నామన్నారు. దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లను అర్హత కలిగిన ప్రతి ఇంటికి అందజేస్తున్నామన్నారు.పేదరికం లేని సమాజాన్ని నిర్మించడం కోసం పి4 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టారన్నారు. నవోదయం కార్యక్రమం ద్వారా నాటుసారా,అక్రమమద్యం రవాణా లేకుండా అన్ని చర్యలను చేపట్టడం జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో గంజాయిని నిరోదించేందుకు ఈగల్ వ్యవస్థని ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర సాధారణ పరిపాలన, పొలిటికల్ & రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ ద్వారా రెవెన్యూ పెరిగిందన్నారు. అధికారులందరూ నిజాయితీగా, పారదర్శకంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలన్నారు. 2016 సంవత్సరంలో ఇక్కడ ఉన్న పాత సారా బాట్లింగ్ ప్లాంట్ కాలిపోయి సుమారు ఎనిమిది నుంచి తొమ్మిది కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. ఇన్సూరెన్స్ క్లైమ్ చేయడం జరిగిందన్నారు. అప్పుడు తాను ఎక్సైజ్ కమిషనర్‌గా పని చేస్తున్నానని ప్రస్తుత మంత్రివర్యులు అప్పుడు కూడా ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉన్నారని వారి ఆదేశాల మేరకు అనంతపురంనకు రావడం జరిగిందని కాలిపోయిన ప్లాంట్ ను పరిశీలించడం జరిగిందన్నారు. నూతన గోడౌన్ నిర్మించేలా మంత్రి ఉత్తర్వులు జారీ చేశారన్నారు.అనంతరం అధునాతన గోడౌన్ గా నిర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కొంత భూ సమస్య ఉందని, ఆ సమస్యను జిల్లా కలెక్టర్ తొందరగా పరిష్కరించాలని, ఇందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆ భూమి కూడా అందుబాటులోకి వస్తే మరిన్ని కార్యాలయాలు ఏర్పాటు చేసి సజావుగా కార్యకలాపాలు నిర్వహించేందుకు వీలుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ అనసూయ దేవి, ఏపీ.ఎస్.బి సి లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ మునుస్వామి,ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి.రామ్మోహన్ రెడ్డి, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, ఎక్సైజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సౌకర్యాలు అందించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ ఏప్రిల్ 10 :** ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సహకార అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా సహకార సమన్వయ అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య, నాబార్డ్ డిడిఎం సుబ్బారెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి జమీవుల్లా, మత్స్యశాఖ అధికారి రాఘవరెడ్డి, పశుసంవర్ధక అధికారి గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకులు ప్రతి 15 రోజులకు ఒక్కసారి శుభ్రం చేయాలి

### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు, పెన్ పవర్ ఏప్రిల్ 10 :** వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశ హాల్ నందు జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ.విజయకుమార్,జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావ్ తో కలిసి వేసవి లో త్రాగునీటి సమస్య లేకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై గ్రామీణ నీటి సరఫరా శాఖ డిఈలు, ఏఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ కార్యాలయం నుండి ఏ ఓ, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ డి ఈ లు,ఏ ఈలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జైన్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహావీర్ జయంతి వేడుకలు







**తిరుపతి/పెన్ పవర్/ఏప్రిల్ 10 :** ఆధ్యాత్మిక ప్రకాశంతో వెలిగిపోయే జైన సమాజానికి మహావీర్ జయంతి ఒక విశిష్టమైన వేడుక. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, మానవాళికి శాంతి, అహింసల గొప్ప సందేశాన్ని అందించిన వర్ధమాన మహావీరుని జన్మదినాన్ని స్మరించుకునే పవిత్రమైన సందర్భం. ఏప్రిల్ 10వ తేదీన దేశవ్యాప్తంగా లక్షలాది మంది జైనులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ పర్వదినాన్ని జరుపుకున్నారు, వర్ధమాన మహావీరుడు, జైన మతంలోని 24వ చివరి తీర్థంకరుడు మహావీర్ జయంతి సందర్భంగా జైన సమాజం అనేక రకాల ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తారు, పేదలకు అన్నదానం చేయడం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, విద్యా సంబంధిత కార్యక్రమాలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు ఈ రోజున ప్రత్యేకంగా చేపడతారు. జైనులు ఉపవాసాలు పాటిస్తారు, హింసను నివారించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. కనీసం చీమలు వంటి చిన్న జీవులకు కూడా హాని కలిగించకుండా జాగ్రత్త వహిస్తారు. అధ్యాత్మిక నగరమైన తిరుపతి లో కూడ జైన మతస్తులు మహావీర్ జయంతి ని ఉల్లాసంగా. ఉత్సాహంగా జరుపుకున్నారు , తల్లవారి జామున ఉదయం 8:05 కు భాగ్వాన్ మహావీర్ చిత్రాపటాని కొత్తవీధిలోని జైన మందిరం నుండి నగర ప్రముఖ విధులలో ఊరేగించారు. ఈ సందర్భంగా జైన సంఘం తరపున అనిల్ జైన్ మాట్లాడుతూ మహావీరుని యొక్క ప్రధాన :బోధనలలో అహింస అత్యంత ముఖ్యమైనది. ఆయన ప్రతి జీవిలోనూ ఆత్మ ఉందని నమ్మారు మరియు ఏ జీవిని హింసించకూడదని బోధించారు. ఆయన కేవలం శారీరక హింసను మాత్రమే కాకుండా, మాటల ద్వారా ఆలోచనల ద్వారా కూడా హింసను నివారించాలని సూచించారు. సత్యం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, ఎల్లప్పుడూ నిజం మాట్లాడాలని మహావీరుడు బోధించారు. అస్తేయం అంటే ఇతరుల వస్తువులను వారి అనుమతి లేకుండా తీసుకోకపోవడం. బ్రహ్మచర్యం అనేది ఇంద్రియాలను నియంత్రించుకోవడం, అపరిగ్రహ అంటే భౌతిక వస్తువులపై వ్యామోహాన్ని తగ్గించుకోవడం. నేటి ప్రపంచంలో హింస, అసత్యం, స్వార్థం పెరిగిపోతున్న తరుణంలో మహావీరుని యొక్క బోధనలు మరింత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. మహావీరుడు చూపిన శాంతి అహింస మార్గం ప్రపంచానికి వెలుగునిచ్చే దివ్వెలాంటిది. మహావీర్ జయంతి సందర్భంగా మనం ఆయన బోధనలను గుర్తుచేసుకోవడమే కాకుండా, వాటిని మన జీవితంలో ఆచరించడానికి ప్రయత్నించాలి. ప్రతి ఒక్కరూ శాంతియుతమైన కరుణతో కూడిన జీవితాన్ని గడపడానికి ప్రయత్నిస్తే, సమాజంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించవచ్చు. ఈ మహావీర్ జయంతి సందర్భంగా, మనం మనలో ఉన్న అంతర్లీనమైన శాంతిని వెలిగించుకుందాం. అహింస, సత్యం, కరుణ అనే ఆయన బోధనలను మన జీవితంలో పాటిస్తూ, ఒక మంచి సమాజాన్ని నిర్మించడానికి కృషి చేద్దాం. అని ఆయన తెలిపారు. తరువాత తిరుపతి సకళ జైన సంఘం తరపున మధ్యానం తిరుపతి ఎస్.వి.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం మరియు గోశాల లో గోవుల కు పచ్చగడ్డి వితరణ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమం లో జైన్ సంఘం అధ్యక్షులు కుశాల్ జైన్, సభ్యులు ఫీసులాల్ జైన్ , జిత్తు జైన్ , రాహుల్ జైన్, సురేష్ జైన్ , మహేందర్ జైన్ , మనోజ్ సురానా జైన్ , గ్యాన్చంద్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జి.ఏ.డి (పొలిటికల్) & రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనాకి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.





**అనంతపురం పెన్ పవర్ ఏప్రిల్ 10 :** అనంతపురం పర్యటనలో భాగంగా గురు వారం జిల్లాకు విచ్చేసిన జి.ఏ.డి (పొలిటికల్) & రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా, ఏపీ.ఎస్. బిసి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డిస్టలరీస్, బ్రెవెరీస్ కమిషనర్ నిశాంత్ కుమార్, రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ లను అనంతపురంలోని సప్తగిరి సర్కిల్‌లో ఉన్న అలెగ్జాండర్ హోటల్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చంలను అందించి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.

## స్వర్ణ నారావారిపల్లి అభివృద్ధిలో భాగంగా టైలరింగ్ శిక్షణ కార్యక్రమం



**తిరుపతి పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 10 :** నారా చంద్రబాబునాయుడు సూచనలు మేరకు మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు, స్వర్ణ నారావారిపల్లి అభివృద్ధిలో భాగంగా డిపిఓ మరియు నారావారిపల్లి స్పెషల్ ఆఫీసర్ సుశీల దేవి పర్యవేక్షణలో ఈరోజు టైలరింగ్ శిక్షణ కార్యక్రమం రెండు బ్యాచులు, అలాగే అసిస్టెంట్ టెక్స్టైల్ ప్రింటర్ ఒక బ్యాచ్, మొత్తం 60 మందికి సెంట్రల్ గవర్నమెంట్ సంకల్ప్ పథకం ద్వారా డిస్ట్రిక్ట్ స్కిల్ కమిటీ అధ్యక్షతన గౌరవ కలెక్టర్ ,చైర్మన్ మరియు పిడి, డిఆర్డిఏ, కన్వీనర్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జనశిక్షణ సంస్థ వారి ద్వారా ఈరోజు టైలరింగ్ రెండు బ్యాచ్లు, మరియు అసిస్టెంట్ టెక్స్టైల్ ప్రింటర్ ఒక బ్యాచ్‌కి శిక్షణ ఇచ్చి ఈరోజు ముగింపు కార్యక్రమం అనగా సర్టిఫికెట్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే గారు,పులివర్తి నాని గారి, శ్రీమతి. పులివర్తి సుధా రెడ్డి గారు, వారు విచ్చేసి శిక్షణ పూర్తి చేసుకున్నటువంటి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రత్యేక చొరవతో స్వర్ణ నారావారిపల్లి అభివృద్ధిలో భాగంగా జిల్లా కలెక్టర్ గారు,ఏపీ ఎస్ ఎస్ డి సి ద్వారా నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి , శిక్షణ పొందిన వారికి మార్కెటింగ్ సదుపాయం, తిరుపతిలో శ్రీ కె.పురుషోత్తం అనే వ్యాపారవేత్త దగ్గర నుంచి మెటీరియల్ ఇక్కడ అందించి ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా నాన్ ఓవెన్ బ్యాగ్స్ అలాగే క్లాత్ బ్యాగ్స్ కుట్టిచ్చే విధంగా ప్రత్యాన్మయ ఏర్పాట్లు ఈరోజు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు

అలాగే బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం ఏర్పాటు చేసి మరియు ఒక కుటుంబం ఒక వ్యవస్థాపకుడు అనే సంకల్పం ద్వారా వారి జీవనోపాధిని మెరుగుపరిచి అలాగే శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ ఈరోజు అందివ్వడంతో పాటు అవసరమైన మేరకు వారికి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడం, ప్రైవేట్ సంస్థల్లో జరుగు తుంది. కావున ఈ శిక్షణకు పొందిన మహిళలందరూ చక్కగా వారు సృజనాత్మ శక్తిని పెంపొందించుకొని ఆర్థికంగా, సాంఘికంగా, నైపుణ్యాన్ని, తెలివితేటలు అభివృద్ధి పరచుకొని వ్యవస్థాపకత అలాగే పర్సనాలిటీ డెవలప్మెంట్ వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యానికి సంబంధించినటువంటి మెలకువలు అన్నీ కూడా ఈ శిక్షణలో నెలరోజుల పాటు ఇక్కడ నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.లోకనాథం, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, ఏపీ ఎస్ఎస్‌డిసి, వారు మాట్లాడుతూ లిసంకల్ప పథకంలో భాగంగా మన నారావారిపల్లెలో 60 మందికి మహిళలకు శిక్షణ ఇచ్చి మార్కెటింగ్ సదుపాయం ,ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అలాగే బ్యాంకు నుంచి రుణ సౌకర్యం తీసుకోవడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. డిఆర్డిఓ వారి సహాయ సహకారాలతో. అలాగే ఈరోజు శిక్షణ పొందిన వారు అందరిని గౌరవ శ్రీమతి. పులివర్తి సుధా రెడ్డి గారి ద్వారా సర్టిఫికెట్లు ఇచ్చి ప్రోత్సహించడం జరిగింది. తర్వాత గంగయ్య, ఏపీఎం, డిఆర్డిఏ, మాట్లాడుతూ స్థానికంగా నారవారి పల్లె, కందులవారి పల్లె, భీమవరం, శేషాపురంలో ఉన్నటువంటి ఎస్ఎస్‌జి మెంబర్స్‌కి ఈ అవకాశం ఏర్పాటు చేయడం జరిగింది. కావున చక్కగా, క్రమశిక్షణతో, అంకితభవంతో, అందరూ రోజు వచ్చి శిక్షణకు హాజరై నెల రోజులు పాటు బాగా నేర్చుకొని వారు కుటుంబానికి భరోసాగా ఉంటూ, ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ సిబ్బంది, ఏపీ ఎస్ఎస్డిసి సిబ్బంది, సునేషు, దిలీప్, జెఎస్ఎస్ సిబ్బంది, హరి, ట్రైనర్స్ మొదలగు వారు పాల్గొన్నారు.

## మానవ హక్కుల ఆధ్వర్యంలో కులాంతర వివాహం



**పలమనేరు పెన్ పవర్ ఏప్రిల్ 10 :** జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గురువారం బంగారుపాలెం మండలం మొగిలి ఈశ్వరుని దేవాలయంలో కులాంతర వివాహం జరిపించినట్లు మానవ హక్కుల సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి.మునిరత్నం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. గంగవరం మండలం దిగువ గొర్రెల దొడ్డి గ్రామం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నారాయణప్ప కుమారుడు మంజునాథ్, పెద్దపంజాణి మండలం శంకర్రాయలపేట (మాడి) గ్రామానికి చెందిన రెడ్డప్ప కుమార్తె శాంభవి,కులాలు వేరైనా ఒకరినొకరు ప్రేమించుకున్నారని తెలిపారు.అబ్బాయి కుటుంబీకులు వివాహానికి ఒప్పుకున్నా, అమ్మాయి కుటుంబీకులు మాత్రం నిరాకరించడంతో ఇరువురు పెళ్లి చేసుకుందామని ఇంటి నుండి వెళ్లిపోయి బెంగళూరులో ఉన్న గొర్రెలదొడ్డి గ్రామానికి చెందిన రాజేంద్రను ప్రేమికులు ఆశ్రయించారన్నారు. అతను వీరి ప్రేమను ఎలాగైనా గెలిపించాలనే సంకల్పముతో జాతీయ మానవ హక్కుల సంస్థను ఆశ్రయించారు అన్నారు. ప్రేమికులిద్దరూ మేజర్లు కాబట్టి మానవ హక్కుల నాయకులు పలమనేర్ డి.ఎస్.పిని సంప్రదించగా ఆయన గంగవరం సిఐ ప్రసాద్ వద్దకు వెళ్లాలని ఆదేశించారన్నారు. సీఐ ప్రసాద్ ఇరువురు తల్లిదండ్రులను స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి ఇద్దరు మేజర్లు కాబట్టి నిర్ణయాధికారం వాళ్లకే ఉందని సామరస్యంగా సర్దుబాటు చేసుకోవాలని ఇరు వర్గాలకు సూచించారన్నారు. అనంతరం మానవ హక్కుల నాయకులు చొరవతో గురువారం ప్రేమికులకు ముందుండి వివాహాన్ని జరిపించామన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల నాయకులు,మణి, సాంబశివ,మహిళా నాయకులు సరస్వతి, చంద్రకళ, రత్నమ్మ, శ్రీనివాసులు, మురళి, గుర్రం సుబ్రహ్మణ్యం, శివ, బంధువులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్‌కు ఘన స్వాగతం







**తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్ 10 :** గురువారం సాయంత్రం తిరుపతి జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నిలం సాహ్ని రిటైర్డు మరియు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుమిదిని రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ వారికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా.

## రెవెన్యూ, సర్వే శాఖల సేవలను సలహాలు కొరకు ఫలవంతంగా వర్క్ షాప్ : జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్






**తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్ 10 :** పీజీఆర్ఎస్ నందు ముఖ్యంగా భూ సంబంధిత రెవెన్యూ, సర్వే అంశాల సమస్యలపై ప్రజల నుండి ఎక్కువ అర్జీలు వస్తున్నాయని, రెవెన్యూ సర్వే శాఖలు అందించే సేవలు ప్రజల సంతృప్తి మేరకు అందిస్తూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు రెవెన్యూ సేవలు మరింత పారదర్శకంగా, నిష్పాక్షికంగా, విస్తృతంగా ఎలాంటి భూ వివాద రహితంగా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించుటకు రెవెన్యూ శాఖలో సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించిన నేపథ్యంలో సీసీఎల్ఏ నిర్దేశాల మేరకు ప్రస్తుతం ఉన్న జీ.ఓలు, మార్గదర్శకాల స్థానే ఏమైనా అవసరమైన మార్పులు చేర్పుల కొరకు వర్క్ షాప్ నిర్వహించి సూచనలు పంపాలని తెలిపిన నేపథ్యంలో, నేడు వర్క్ షాప్ నందు విస్తృతంగా మేధో మథనం ద్వారా పలువురిచే సూచించబడిన సూచనలు సలహాలను తీసుకుని సిసిఎల్ఎకి కాన్సాలిడేట్ చేసి పంపునన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రోజ్ మండ్, సుధారాణి, తిరుపతి, శ్రీకాళహస్తి, ఆర్డీవోలు రామ్ మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, పలువురు తహసీల్దార్లు, సంబంధిత కలెక్టరేట్ సిబ్బంది, ఆర్ఐ, వీఆర్ఓలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం గణనాధుని సేవలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినాని శివనాథ్ చిన్ని



**కాణిపాకం/పెన్ పవర్/ఏప్రిల్ 10 :** గణనాధుని సేవలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాద్ చిన్ని. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని , స్వామి వారి దర్శించుకున్నారు, ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటం అందజేసిన ఆలయ ఏఈవో రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## వైభవంగా శ్రీవారి వసంతోత్సవాలు

**తిరుమల తిరుపతి పెన్ పవర్ ఏప్రిల్ 10 :** తిరుమలలోని వసంతోత్సవ మండపంలో శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు గురువారం శోభాయమానంగా ప్రారంభమయ్యాయి. వసంత ఋతువులో శ్రీ మలయప్పస్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ' మని పేరు ఏర్పడింది. ఎండ వేడి నుండి స్వామివారు ఉపశమనం పొందేందుకు జరిపే ఉత్సవం కావడంతో దీన్ని ఉపశమనోత్సవం అని కూడా అంటారు. ఈ ఉత్సవంలో సుగంధాన్ని వెదజల్లే పుష్పాలతోపాటు పలురకాల మధురఫలాలను స్వామివారికి నివేదిస్తారు. ఈవేడుకల కోసం ఆకర్షణీయంగా మండపాన్ని రూపొందించారు. ఇందులో భాగంగా శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీమలయప్పస్వామి వారు నాలుగు మాడవీధుల్లో ఊరేగింపుగా వసంత మండపానికి వేంచేపు చేశారు. ఉదయం ఆస్థానం చేపట్టారు.

**వైభవంగా స్నపనతిరుమంజనం :** వసంతోత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు శ్రీ భూ సమేత మలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా క్షీర(పాలు), దధి(పెరుగు), మది(తేనె), నారికేళం(కొబ్బరినీళ్లు), హరిద్రోదకం(పసుపు), గంధోదకం(గంధం)తో స్నపనం నిర్వహించారు. వీటితో శంఖధార, చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను వైఖనసాగమోక్తంగా చేపట్టారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమజాతి పుష్పమాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్లు సాయంత్రం అక్కడినుండి బయల్దేరి ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు.

**ఏప్రిల్ 11న స్వర్ణరథోత్సవం :** వసంతోత్సవాల్లో రెండవ రోజైన ఏప్రిల్ 11న ఉదయం 8 నుండి 10 గంటల వరకు శ్రీభూ సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామి, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, పేష్కార్ శ్రీ రామ కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వారసత్వ సంపదను కాపాడాల్సిన బాధ్యత మనది

### కేంద్ర గనుల మంత్రిత్వశాఖ కార్యదర్శి వి.ఎల్.కాంతారావు








**కడప, పెన్ పవర్ ఏప్రిల్ 10 :** ప్రపంచ స్థాయి గుర్తింపు పొందుతున్న గండికోట పర్యాటక కేంద్రం మన భౌగోళిక వారసత్వ సంపద అని.. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని కేంద్ర గనుల మంత్రిత్వశాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతారావు పేర్కొన్నారు. గురువారం గండికోట పర్యాటక క్షేత్రంలోని అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీ మీటింగ్ హాలులో "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భౌగోళిక కార్యకలాపాలు" అనే అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి కేంద్ర గనుల మంత్రిత్వశాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా ఏడిజి (సౌత్ రీజన్) ఎస్.డి. పట్భుజే, ఎపి టూరిజం ప్రాజెక్ట్స్ ఈడీ ఎం. శేషగిరి, రాష్ట్ర భూగర్భ గనుల శాఖ ఎడి డబ్ల్యు.బి. చంద్రశేఖర్, ఆర్కియాలజికల్ సర్వే ఆప్ ఇండియా ఎడిజి జాన్విజ్ శర్మ, కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ జెడిజి అరుణ్ శ్రీవాత్సవ, జియోలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (క్యూరేటరల్) డిప్యూటీ డిజి స్నిగ్ధా ఘటక్ లతో పాటు.. రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆడినరాయణరెడ్డి, జేసీ అదితిసింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర గనుల మంత్రిత్వశాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతారావు మాట్లాడుతూ.. గ్రాండ్ కన్యాన్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన గండికోట గార్జ్ కు ప్రపంచ స్థాయిలో.. యునెస్కో గుర్తింపు ఆమోదం కోసం కేంద్ర జియోలజికల్ సర్వే ఆప్ ఇండియా ఉన్నతాధికారులు ప్రతినిధులుగా హాజరై ఇక్కడి వనరులు, భౌగోళిక స్థితిగతులు, సంస్కృతిక పరిస్థితులను పరిశీలించి యునెస్కో వారు సూచించిన ప్రమాణికాల ఆధారంగా నివేదికలను తయారు చేయడం జరుగుతుందన్నారు. గండికోట లోయ ప్రాంతంలో అరుదైన శిలాసంపద నెలవై ఉండడం గండికోట పర్యాటక వారసత్వ సంపదగా చెప్పవచ్చన్నారు. కాకపోతే.. సహజ వనరులను కాపాడుకోవడంలో స్థానికులు, ప్రజా ప్రతినిధులు, అధికారుల బాధ్యత కూడా ఎంతైనా ఉందన్నారు. పర్యాటక ప్రాంతాలు అనేవి పరిశుభ్రతతో పాటు, ఆరోగ్యవంతంగా వుండేలా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పర్యాటక ప్రదేశాలు కేవలం ఆదాయ వనరుగానే కాకుండా.. భౌగోళిక వారసత్వ సంపదను కాపాడుకునే. లోగిల్లుగా కూడా ఉండాలన్నారు. కాగా అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాచుర్యం పొందిన పర్యాటక ప్రాంతమైన "గండికోట పర్యాటక కేంద్రం" భవిష్యత్తులో ప్రపంచ పర్యాటక రంగాన్ని శాసిస్తుందనడంలో అతిశయోక్తి లేదన్నారు. అంతకుముందు కేంద్ర గనుల మంత్రిత్వశాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతారావు గండికోట సమాచార ప్యానెల్ బోర్డును ఆవిష్కరించిన అనంతరం గండికోట గార్జ్ పరిసర ప్రాంతాలు, గండికోట పోర్టులోని వివిధ సందర్శనీయ ప్రదేశాలను జియోలజికల్, ఆర్కియాలజికల్, టూరిజమ్ శాఖ అధికారులతో కలిసి తిలకించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జమ్మలమడుగు తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, కన్సల్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఓర్పు, సహనము ఉంటే ఉన్నత స్థాయికి..

### సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి



**పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 11 :** ప్రపంచంలో అత్యంత విజయ వంతమైన వ్యక్తులు ఎలాంటి లక్షణాలు కలిగి ఉన్నారు ఒక పరిశోధన ద్వారా తెలుసుకుందాం. స్కూల్లో క్లాస్ టీచర్ తన క్లాసులోని పిల్లలందరి ముందు మిఠాయి వుంచి వారికి ఒక షరతు పెట్టాడు. వినండి పిల్లలూ! మరో పది నిమిషాల వరకు మీరందరూ మీ మిఠాయి తినకూడదు!" అని చెప్పి తరగతి గది నుండి వెళ్లిపోయాడు. క్లాస్ రూమ్‌లో కొద్దిసేపు నిశ్శబ్దం ఆవరించింది. పిల్లలందరూ తమ ముందు ఉంచిన మిఠాయి వైపు చూస్తున్నారు, గడిచే ప్రతి క్షణం వారి ఆతృతను అదుపులో ఉంచుకోవటం చాలా కష్టంగా ఉంది. పది నిమిషాల తర్వాత టీచర్ ఆ క్లాస్ రూమ్ లోకి ప్రవేశించారు. అతను పరిస్థితిని సమీక్షించాడు. మొత్తం క్లాస్ లో మిఠాయిలు తిననివారు ఏడుగురు పిల్లలు ఉన్నారని కనుగొన్నాడు. మిగిలిన పిల్లలందరూ మిఠాయి తినేసి, దాని రంగు, రుచి గురించి గట్టిగా మాట్లాడుకుంటున్నారు. ఉపాధ్యాయుడు తన డైరీలో ఈ ఏడుగురు పిల్లల పేర్లను రహస్యంగా నమోదు చేసి, బోధన ప్రారంభించాడు. ఈ ఉపాధ్యాయుడి పేరు 'వాల్టర్ మిషెల్'. కొనేళ్ల తర్వాత వాల్టర్ తన డైరీని తెరిచి ఆ ఏడుగురు పిల్లల పేర్లను బయటకు తీసి వారు ఇప్పుడు ఏం చేస్తున్నారన్న సమాచారం తెలుసుకున్నాడు. ఈ ఏడుగురు చిన్నారులు తమ తమ రంగాల్లో మంచి విజయాలు సాధించారని తెలుసుకున్నాడు. అదే తరగతికి చెందిన మిగిలిన విద్యార్థుల గురించి కూడా ఆరా తీశాడు. వారిలో ఎక్కువ మంది సాదాసీదా జీవితాన్ని గడుపుతున్నారని, కొంతమంది ఆర్థికంగా, సామాజికంగా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలుసుకున్నాడు. వాల్టర్ తన పరిశోధనను ఈ ఒక్క వాక్యంలో ముగించాడు.కేవలం ఒక్క పది నిమిషాలు కూడా ఓపిక పట్టలేని వ్యక్తి, జీవితంలో ఎప్పటికీ పురోగమించలేడు." ఈ పరిశోధన ప్రపంచవ్యాప్త ఖ్యాతిని పొందింది. ఉపాధ్యాయుడు వాల్టర్ పిల్లలకు ఇచ్చిన మిఠాయి, "మార్ష్ మెల్లో" అవడంవల్ల, ఇది "మార్ష్ మెల్లో సిద్ధాంతం" అని పిలువబడింది. ఈ సిద్ధాంతం ప్రకారం, ప్రపంచంలో అత్యంత విజయవంతమైన వ్యక్తులు ఎల్లప్పుడూ అనేక ముఖ్యలక్షణాలతో పాటు 'ఓర్పు'ని కూడా కలిగిన వారే. కావున సహనం ఓర్పు ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం అనేది గ్రహించాలి.

సేకరణ. సి.వి.విజయభాస్కర్ రెడ్డి

## టిడిపి నేత మునస్వామి చిత్ర పటానికి ఎమ్మెల్యే ఆదిమూలం నివాళి



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 10 :** కెవీబీ పురం మండలం దిగవ పుత్తూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత మునస్వామి పది రోజుల క్రితం మరణించారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దిగవ పుత్తూరు గ్రామానికి చేరుకుని మునస్వామి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కోదండరాముని తెప్పోత్సవాలు దృశ్యమాలిక









# మెగా జాబ్ మేళాలో 14 కంపెనీలు

### రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల, పెన్ పవర్ ఏప్రిల్ 10 :** నంద్యాల జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని పిఎస్ సి & కెవిఎస్ సి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆవరణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను జిల్లా కలెక్టర్ జి రాజకుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. ఈ జాబ్ మేళాలో 14 పేరెన్నిక కంపెనీలో పాల్గొని దాదాపు 589 కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువత నిరుత్సాహపడకుండా ప్రతినెల జాబ్ మేళాను నిర్వహిస్తామని ఆసక్తిగల నిరుద్యోగులు జాబ్ మేళాలో పాల్గొనేందుకు అవసరమైన శిక్షణను పెంపొందించుకోవాలన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. తనకు తెలిసిన హైదరాబాద్ కంపెనీ యాజమాన్యాలు కూడా జాబ్ మేళా నిర్వహించేందుకు ఉత్సాహం చూపుతున్నారని మంత్రి ఈ సందర్భంగా అన్నారు అన్నారు. మెగా జాబ్ మేళాలో అరబిందో ఫార్మసీ, అపోలో ఫార్మసీ,అమెజాన్, ఆల్ డిక్సన్ టెక్నాలజీస్, రేస్ డైరెక్ట్ సర్వీసెస్, నవత ట్రాన్స్పోర్ట్, పేటీఎం, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యూజన్ మైక్రోఫైనాన్స్, మాళవిక డెవలపర్స్, ఫాక్స్ కాన్, ఈ ప్యాక్ టెక్నాలజీస్, ఫ్యూచర్ ప్రాపర్టీ సొల్యూషన్స్ కంపెనీ యాజమాన్యాలతో పాటు డిఎస్డిఓ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సోమశివారెడ్డి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, జెకెసి కోఆర్డినేటర్ పార్వతి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 10 :** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా గారి ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తి తో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈరోజు 39వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, రిటైర్డ్ ఎమ్మార్వో చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, వెంకటరమణ యాదవ్, దినేష్ సురేష్, లక్ష్మణ్, ముని చంద్ర,దినేష్ సాయి, చందు, నవీన్, వెంకటయ్య, రాజా, వీర మహిళలు, లక్ష్మి, రాజ్యలక్ష్మి,శారద, గాయత్రి, బత్తేమ్మ, పాల్గొన్నారు.

## పొదిలి పట్టణ సమీపంలో రోడ్డు ప్రమాదం





**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 10 :** పొదిలి పట్టణానికి సమీపంలో గల కాటూరి వారి పాలెం గ్రామం వద్ద గురువారం నాడు రోడ్డు ప్రమాదం జరిగింది రెండు మోటారు సైకిళ్ళు ఎదురుగా వచ్చి ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది ఈ ప్రమాదంలో రెండు మోటార్ సైకిల్ పై గల నలుగురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు ప్రమాద సమాచారం తెలుసుకున్న 108 వాహనపు సిబ్బంది క్షతగాత్రులను పొదిలి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం చేర్పించారు అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం వారిని ఒంగోలు తరలించారు గాయపడిన నలుగురిలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరో ముగ్గురి పరిస్థితి విషమంగా మారింది ప్రమాదంలో గాయపడిన వారందరూ రాజస్థాన్ రాష్ట్రానికి చెందినవారుగా తెలిసింది ప్రమాదంలో గాయపడిన అన్నా రామ్, విద్యా రామ్, మహేంద్ర, సిద్ధార్థ రెడ్డిగా తెలిసింది. పొదిలి నుండి చీమకుర్తి మండలం లోని బోదవాడ గ్రామానికి వెళ్లే క్రమంలో ఈ ప్రమాదం జరిగింది ప్రమాదంలో గాయపడిన వారందరూ యువకులే కావడం విశేషం ఈ సంఘటనపై పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.







వైభవంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని గరుడసేవ





# ఏఎన్ఎం పదోన్నతులలో.. అంతా మాఇష్టం..!



**చిత్తూరు పెన్ పవర్ ఏప్రిల్ 10 :** తిమ్మిని బొమ్మగా.. బొమ్మను తిమ్మిగా చేయగలరు.. అన్నది ఉమ్మడి చిత్తూరు జిల్లా వైద్యఆరోగ్య శాఖ తీరు బుధవారం విడుదల చేసిన ఏఎన్ఎం పదోన్నతుల జాబితా తేట తెల్లమైంది. రాష్ట్ర ప్రభుత్వ స్పష్టమైన ఆదేశాలతో సచివాలయ హెల్త్ సెక్రెటరీల ఎంపిక డీఎస్సీ ద్వారా పకడ్బందీగా నిర్వహించినా.. నియామకాలలో నిబంధనలకు నీళ్ళొదిలారన్నది.. పదోన్నతుల జాబితా ఎంపికలో బట్టబయలు అయింది.ఆది నుంచీ నేటి వరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ చెప్పిందే వేదం.. చేసేదే చట్టం.. అన్న రీతిలో వ్యవహరిస్తూ పరిపాలన సాగిస్తోందన్నదని బహిరంగ ఆరోపణలు, విమర్శలు ఉన్నప్పటికీ ఉన్నతాధికారులు పట్టించు కోకపోవడం వలన.. నేటికీ ఆ వారసత్వం కొనసాగుతూనే.. పదోన్నతుల ఎంపికలో.. అన్నీ బావున్నా..ఆరవ లక్షణం లేదన్నది తెలుస్తోంది.

**ఆలోచన బావున్నా.. ఆచరణలో గోవిందం :**

2019లో అప్పటి ప్రభుత్వం గ్రామ,వార్డు సచివాలయాలను ఏర్పాటు చేస్తూ ప్రతి సచివాలయానికి ఒక ఏఎన్ఎం హెల్త్ సెక్రటరీ పోస్టు ఉండేలా నోటిఫికేషన్ ఇచ్చారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గ్రామ,వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీలుగా ఎంపిక సక్రమంగా జరిగినా అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలనలో బోగస్ సర్టిఫికేట్‌లతో ఎంపికైన కొందరిని తొలగించగా.. మరి కొందరికి సర్టిఫికేట్‌లు సక్రమం చేసుకోవాలని కొంతగడువు కూడా ఇచ్చింది. ఈ గడువులో గుర్తింపులేని నర్సింగ్ ట్రైనింగ్ సెంటర్లు, గతంలో పనిచేస్తూ మూతబడిన నర్సింగ్ ట్రైనింగ్ సెంటర్ల నుంచి.. బోగస్ సర్టిఫికేట్లు తెచ్చుకుని అంగబలం, ధనబలం,రాజకీయ బలంతో విధులలో చేరినట్ల పదోన్నతుల జాబితా విడుదలలో అనుమానాలు మొదలైయ్యాయి. 2019 అక్టోబర్ 14 నుంచీ మొదలై.. డిసెంబరు నెలాఖరు వరకు విడతల వారీగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 1064మంది హెల్త్ సెక్రటరీలు ఆయా ప్రాంతాలలో విధులు నిర్వర్తిస్తూ వస్తున్నారు. కాసులు లేనిదే.. కంచం కరుగదు అన్నవిధంగా.. ఏఎన్ఎం పదోన్నతులలో కూడా జిల్లా వైద్యఆరోగ్య శాఖ తీరుపై అనుమానాలు ఉన్నాయి.

**"సర్దుబాటు"లతో పదోన్నతులకు "కౌన్సిలింగ్" :**

ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఎంపిక, నియామకాలు, పదోన్నతులు జరగాల్సివుంది. ఏఎన్ఎం-3 నుంచీ ఎంపీహెచ్ఏ(ఎఫ్)గా పదోన్నతులకై.. సీనియారిటీ జాబితాను ఫిబ్రవరి 21న విడుదల చేశారు.మార్చి 15వ తేదీన పదోన్నతుల మెరిట్ కమ్ రోస్టర్ జాబితా విడుదల చేశారు. మార్చి 22,23 తేదీలలో కౌన్సిలింగ్ నిర్వహించాల్సి ఉండగా,చాలామంది వాటిపై అభ్యంతరాలు తెలిపారు.వీటిపై జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్లు కూడా సమీక్షించారు. అయితే పదోన్నతుల జాబితా ఎంపికలో వైద్యఆరోగ్యశాఖ కార్యాలయం తీరు.. ఉన్నతాధికారులకే అంతుచిక్కడం లేదన్నది తెలుస్తోంది. అర్హులను తొలగించి.. అనర్హులను జాబితాలో చేర్చడం.. సర్దుబాటుతో కౌన్సిలింగ్ నిర్వహించడంపై ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఏఎన్ఎంలు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. జిల్లా వైద్యశాఖపై మండిపడుతున్నారు.

**అభ్యంతరాలకు అవకాశం ఇవ్వకుండా.. తుది జాబితాతో కౌన్సిలింగ్ :**

ఉమ్మడి చిత్తూరు జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏది ఏమి చేసినా.. రికార్డు బద్ధలు కావాల్సిందే. మొదటి జాబితాలో అంతా అక్రమంగా జరిగిందని, వాటిని సక్రమం చేయాలని.. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు లిఖిత పూర్వకంగా విజ్ఞాపనలు, ఫిర్యాదులు, అభ్యంతరాలు చేసినా.. అంతా మాఇష్టం అన్నవిధంగా వ్యవహరించారని పదోన్నతుల తుది జాబితా విడుదలలో స్పష్టమవుతోంది. ఇదిలా వుండగా.. పదోన్నతులు జాబితా విడుదల చేసి, అభ్యంతరాలకు అవకాశం లేకుండా పక్కా.. ప్లాన్‌గా వ్యవహరించారన్నది తెలుస్తోంది. కార్యాలయ పనిచేయ సమయంలో కాకుండా ఏప్రిల్ 08 మంగళవారం సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో పదోన్నతుల జాబితా విడుదల చేశారు. మరుసటిరోజు అనగా బుధవారం అంటే.. ప్రతి ఏఎన్ఎం కచ్చితంగా వ్యాక్సిన్ విధులు సాయంత్రం వరకు నిర్వహించాల్సి ఉంది.అదేరోజు ఎవరైనా విధులకు గైర్హాజరు అయితే చర్యలు తీసుకోచ్చు. అదేరోజు సాయంత్రం 5గంటల లోపు అభ్యంతరాలను జిల్లా కలెక్టర్‌కు తెలుపవచ్చు అని పేర్కొన్నారు. అయినా బుధవారం పోస్టు ద్వారా అభ్యంతరాలు పంపిస్తే.. గురువారం అనగా ఏప్రిల్ 04వ తేదిన కేంద్ర ప్రభుత్వ సెలవుదినం కాగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయానికి చేరుతాయి.ఈ ప్లాన్ ప్రకారం అర్హులైన ఏఎన్ఎంల నుంచీ అభ్యంతరాలు రానివ్వకుండా జిల్లా వైద్యఆరోగ్యశాఖ తీరును పలువురు పెదవిస్తున్నారు.

**తొలివిడత పదోన్నతుల కౌన్సిలింగ్ పూర్తి :**

చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ చెప్పిందే చట్టంలా జరుగుతోంది. అనుకున్న విధంగా పదోన్నతులలో తొలివిడత కౌన్సెలింగ్ గురువారం పూర్తి కాగా, వారికి పోస్టింగుల విషయంలో బేరసారాలు జరుగుతున్నట్లు సమాచారం. తిరుపతికి చెందిన చాలామందికి కుప్పం ప్రాంతంలో పోస్టింగులు ఇవ్వడంపై.. ఆ ప్రాంత ఏఎన్ఎంలు ససేమిరా అనడంతో.. ముడుపులు చెల్లించిన వారికి కావాల్సిన చోటికి.. పదోన్నతి బదిలీలు చేస్తామని బహిరంగంగా చెప్పడం కొసమెరుపు.దీనిపై జిల్లా ఉన్నతస్థాయి స్పందించక పోవడం అనుమానాలకు దారితీస్తున్నాయి.

**అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి :**

ఉమ్మడి చిత్తూరు జిల్లా వైద్యఆరోగ్యశాఖ పనితీరుపై చిత్తూరు, తిరుపతి,అన్నమయ్య జిల్లాకలెక్టర్లు,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పదోన్నతుల సెలక్షన్ కమిటీ అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 2019లో నిర్వహించిన రిక్రూట్‌మెంట్ విధానాలు,అనర్హులకు అవకాశం కల్పిస్తూ.. ప్రస్తుతం జరుగుతున్న పదోన్నతుల తీరుపై రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,రాష్ట్రమంత్రి నారా లోకేష్, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌లు సైతం స్పందించాల్సి ఉంది.

# పాపం.. గంగరాజు... ఒక్కరితో పెళ్లికైనా అనుమతి ఇవ్వండి

**అనంతపురం, ఏప్రిల్ 10, పెన్ పవర్:** శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి.సాధారణంగా వివాహంఅనేది ఒక యజ్ఞం లా మారిపోయింది. సరైన అమ్మాయి దొరకక చాలామంది అబ్బాయిలు సతమతమవుతుంటారు. పెళ్లి చేసుకునేందుకు చాలా రకాలుగా ఇబ్బంది పడుతుంటారు. సంబంధాలు చూస్తూ చూస్తూ చివరకు విసిగిపోయిన వారు ఉంటారు. కానీ ఓ యువకుడికి మాత్రం అరుదైన అవకాశం దక్కింది. అలా సృష్టించుకున్నాడు ఆయన ఆ అవకాశం. ఏకంగా ఇద్దరు యువతులతో పెళ్లికి రెడీ అయిపోయాడు. అయితే ఆ ఇద్దరు యువతులు కూడా అక్కాచెల్లెళ్లు కావడం మరీ విశేషం. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి. అయితే ఈ క్రమంలో సోషల్ మీడియా ద్వారా ఈ విషయం పోలీసుల వరకు వెళ్ళింది. దీంతో పోలీసు విచారణలో అడ్డంగా బుక్కయ్యాడు సదరు వరుడు. ఆ ఇద్దరూ అక్కా చెల్లెళ్లు అని తేలగా.. మైనర్లు అని పోలీసులు గుర్తించారు. ఆ వివాహాలను నిలిపివేయించారు. సదరు యువకుడితో పాటు కుటుంబ సభ్యులను పిలిచి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లను వివాహం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దీంతో ఆ పెళ్లిని నిలిపివేశారు.అయితే ఈ ఇద్దరు యువతులు అక్కా చెల్లెళ్లు కావడం విశేషం. అందులో ఒకరికి పదహారేళ్లు , మరొకరికి 15 ఏళ్లు ఉన్నాయని తెలిసింది. వెంటనే అధికారులు ఇరువైపులా తల్లిదండ్రులను, కళ్యాణ మండపం నిర్వాహకుడిని పోలీస్ స్టేషన్ కు పిలిచి మాట్లాడారు. అయితే ఇద్దరితో కాకపోయినా.. ఒకరితోనైనా పెళ్లి చేసేందుకు అనుమతించాలని వారు కోరారు. కానీ ఇద్దరు మైనర్లు కావడంతో అధికారులు నిరాకరించారు. చిన్నపిల్లలకు వివాహాలు చేస్తే వచ్చే సమస్యలను వారికి వివరించారు. అయితే ఒక్క యువకుడికి ఇద్దరు అక్కచెల్లెళ్లను వివాహం జరిపించేందుకు సిద్ధపడడం వెనుక మతలబు ఏమిటో అర్థం కావడం లేదు. అయితే కేవలం వెడ్డింగ్ కార్డు వైరల్ కావడంతోనే ఈ పెళ్లి నిలిచిపోయింది. లేకుంటే సదరు యువకుడు పెళ్లి చేసుకోవడం%ౌ% డ్యూయెట్లు పాడుకోవడం జరిగిపోయేది.

# పీ4 పథకంతో కుటుంబాల దత్తత

**విజయవాడ, ఏప్రిల్ 10, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా థింక్ ట్యాంక్ ను ఏర్పాటు చేసుకుంటారు. వారు అనేక రకాలుగా ఆలోచించి ఇటు ఓటు బ్యాంకు పెరిగి రాజకీయంగా పార్టీ బలోపేతం అవ్వడమే కాకుండా చంద్రబాబు పాలనకు మంచి మార్కులు జనంలో పడేలా అన్ని రకాలుగా ఆలోచించి తగిన పథకాలను రూపొందిస్తారు. థింక్ ట్యాంక్ రూపొందించిన వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే చంద్రబాబు అందిపుచ్చుకుంటారు. అందులో నుంచి ఈ ఏడాది వచ్చిందే పీ4 పథకం. పేదరిక నిర్మూలన కోసం ఈ పథకాన్ని తెచ్చారు. సంపన్నులు పది శాతం ఉంటే పేదరికం ఎక్కువ శాతం ఉంది కాబట్టి వారిని ఆదుకునేందుక ఈ పథకాన్ని తెచ్చారు.మొన్న ఉగాది నాడు పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించారు. అయితే ఆశించిన రీతిలో ఇప్పటి వరకూ పెద్దగా రెస్పాన్స్ రాకపోవడంతో చంద్రబాబు పీ4 పథకానికి సంపన్నులు ఆకట్టుకునేలా చర్యలు తీసుకునేందుకు ప్రజాప్రతినిధులతో పాటు తనకు సుదీర్ఘకాలం నుంచి సహకారం అందిస్తూ వస్తున్న పారిశ్రామిక వేత్తలకు అప్పగించారు. వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి కనీసం ఐదు లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆన్ లైన్ ద్వారా సంపన్నులు నేరుగా పేదలను ఆదుకునేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.నియోజకవర్గాల వారిలో ప్రధానంగా సంపన్నులను గురించి పీ4 పథకానికి సాయం అందించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ వంతుగా ప్రయత్నం చేయాలని కోరారు. ఇది ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని ప్రజాప్రతినిధులను ఆదేశించారు. వచ్చే ఉగాది పండగ నాటికి




ఎంత మేర బంగారు కుటుంబాలకు లబ్ది జరిగింది? సంపన్నుల పేర్లతో పాటు పారదర్శకంగా వివరాలను వెల్లడించి ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా అవసరమైన చర్యలు సత్వరం ప్రారంభించాలని గట్టిగా కోరారు. ఒక పథకం విజయవంతం కావాలంటే తొలుత మనం శ్రమించాలని, తర్వాత పథకం దానంతట అదే విస్తృతంగా డెవెలప్ అవుతుందని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు.ముఖ్యంగా పేదరికంలో మగ్గుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని బంగారు కుటుంబాల కింద ఎంపిక చేస్తే వారు కూడా పార్టీ జెండా దించకుండా మరింతగా రాజకీయంగా ఉపయోగపడతారని చంద్రబాబు వేస్తున్న అంచనాలు వర్క్ అవుట్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. దీంతో పాటు వచ్చే ఏడాది కూడా మరో కొత్త పథకంతో జనం ముందుకు రావాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు థింక్ ట్యాంక్ నాలుగైదు పథకాలకు రూపకల్పన చేసినట్లు సమాచారం. వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే కాకుండా ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజలు ఎక్కువ శాతం మంది లబ్ది పొందేలా మరొక కొత్త పథకాన్ని చంద్రబాబు తెచ్చేయోచనలో ఉన్నారు.

# రోజా సీక్రెట్ మీటింగ్ పై రచ్చ రెండు పార్టీల్లోనూ ప్రచారం



**తిరుపతి, ఏప్రిల్ 10, పెన్ పవర్:** ఆర్కే రోజా. మాజీ మంత్రి. వైసీపీ మౌత్ ఫీస్. పాలిటిక్స్‌లోనూ ఖబర్దస్త్ కామెడీ చేస్తుంటారు. గతంలో వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయమంతా రోజా చుట్టూనే తిరిగింది. అసెంబ్లీలోనూ ఓవరాక్షన్ చేశారు. ఆనాటి స్పీకర్ కోడల.. ఆమెను ఏడాదికిపైగా సభ నుంచి సస్పెండ్ చేశారు. ఫైర్ బ్రాండ్ లీడర్‌గా ఆ రోజుల్లో ఓ వెలుగు వెలిగారు. కానీ, ఈసారి మాత్రం సీన్ మారింది. దారుణ పరాజయంతో ఇంటికే పరిమితమవుతున్నారు. రాజకీయాల్లో యాక్టివ్‌గా లేరు. మీడియా ముందుకూ రావట్లేదు. ఆమెను టన్నుల్లో భయం వెంటాడుతోందని అంటున్నారు.అరెస్టుల లిస్టులో బోరుగడ్డ, పోసాని, వల్లభనేనిల తర్వాత.. పెద్దిరెడ్డి, కొడాలి, పేర్ని, అంబటి, రోజాల పేర్లే వినిపిస్తున్నాయి. కొడాలి హాస్పిటల్‌లో ఉండటంతో ప్రస్తుతానికి కాస్త రిలాక్స్. పేర్నికి ఆల్రెడీ ఉచ్చు బిగిసింది. పెద్దిరెడ్డి, అంబటి, రోజాల కోసం వేట మొదలైంది. ఇదే ఇప్పుడు రోజమ్మను టెన్షన్‌కు గురి చేస్తోందని అంటున్నారు. తన అరెస్ట్ పక్కా అని ఫిక్స్ అవడంతో.. ఆకులు పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. టీడీపీలో ఉన్న పాత పరిచయాలను కొత్తగా వాడేసుకుంటున్నారట. చంద్రబాబు కేబినెట్‌లో కీలక పోస్టులో ఉన్న ఓ మంత్రితో ఇటీవల రోజా రహస్యంగా సమావేశమయ్యారని తెలుస్తోంది. రాయలసీమకు చెందిన ఆ మంత్రిని రోజా విజయవాడలో కలిశారట. ఇదే అంశం ఇప్పుడు ఇటు టీడీపీలో, అటు వైసీపీలో కలకలం రేపుతోంది.

రోజా మంత్రిగా ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్ర పేరుతో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఆడుదాం ఆంధ్రపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని మంత్రి రాంప్రసాద్ ప్రకటించారు. పక్కా ఆధారాలు ఉన్నాయని రేపో, మాపో ఆర్కే రోజా అరెస్ట్ అంటూ ప్రచారమూ జరుగుతోంది. ఇలాంటి టైమ్‌లో ఓ మంత్రితో రోజా సీక్రెట్ మీటింగ్ అందుకోసమేనా? విచారణ నుంచి తప్పించుకోవడానికేనా? ఆ మంత్రితో లాబీయింగ్ చేస్తున్నారా? అందుకు చంద్రబాబు, లోకేశ్‌లు ఒప్పుకుంటారా?లోకేశ్ రెడ్‌బుక్ టాప్‌లిస్ట్‌లో ఉన్న రోజాను.. ఆ మంత్రి ఎందుకు కలిశారంటూ టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్, పవన్‌లపై రోజా చేసిన కామెంట్స్ గుర్తులేవా? అప్పుడే మర్చిపోయారా? ఆమెతో భేటీ కావాల్సిన అవసరం ఏముంది? అంటూ మండిపడుతున్నారు. మేటర్ చంద్రబాబు దృష్టికి కూడా వెళ్లిందని.. ఆయన సైతం వాళ్ల భేటీపై సీరియస్‌గా ఉన్నారని తెలుస్తోంది. త్వరలోనే ఆ మంత్రిని పిలిపించి మందలించే ఛాన్సెస్ ఉన్నాయని అంటున్నారుటీడీపీలోనే కాదు.. అటు వైసీపీ నేతలు కూడా రోజా తీరుపై ఫైర్ అవుతున్నారు. ఓ వైపు అధికార పార్టీపై తమ అధినేత తీవ్రంగా పోరాడుతుంటే.. ఆ మంత్రితో రోజా రహస్య సమావేశాలు ఏంటని ప్రశ్నిస్తున్నారు. మిగతా మాజీ మంత్రులు తమపై నమోదవుతున్న కేసులపై పోరాడుతుంటే.. రోజా మాత్రం ఇలా సరెండర్ కావడం పార్టీకి తలవొంపులని మండిపడుతున్నారు. ఎవరు ఏమనుకుంటున్నా.. రోజా మాత్రం కేసుల నుంచి ఎలాగైనా బయటపడాలని గట్టిగా ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. అక్రమ కేసులకు భయపడబోమని ప్రెస్‌మీట్‌లలో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే%ౌ% మరోవైపు తన రాజకీయ అనుభవమంతా ఉపయోగించి.. రహస్య మంత్రాంగంతో ఎలాగైనా చిక్కుల్లో చిక్కుకోకుండా తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

## ఒంటిమిట్ట రాముడి కళ్యాణానికి అంతా సిద్ధం

**కడప, ఏప్రిల్ 10, పెన్ పవర్:** కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరాముడి కల్యాణోత్సవానికి తరలివచ్చే భక్తులకోసం లడ్డూలు సిద్ధం చేస్తోంది తిరుమల తిరుపతి దేవస్థానం. ఏప్రిల్ 6న ప్రారంభమైన శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. రామచంద్రుడి కల్యాణాన్ని చూసి తరించేందుకు భారీగా భక్తులు తరలివస్తారు. ఈ కల్యాణోత్సవంలో పాల్గొనే భక్తులకు తిరుమల లడ్డూ ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది టీటీడీ. ఈ మేరకు తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-2లో ఏప్రిల్ 09 బుధవారం రోజు శ్రీవారి సేవకుల సాయంతో లడ్డూలను ప్యాకింగ్ చేయించింది. డిప్యూటీ ఈవో శివప్రసాద్, %రాజుూ% బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది తిరుమలేశుడి సేవకులు 70 వేల లడ్డూలు ప్యాకింగ్ చేశారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన బుధవారం కోదండరాముడు నవనీత కృష్ణాలంకారంలో ముగ్ధ మనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7:30కు మొదలైన స్వామివారి ఊరేగింపు కన్నులపండువగా సాగింది. భక్త జన బృందాల చెక్క భజనలు, కోలాటాలతో మధ్య భక్తుల కీర్తనలు అందుకుంటూ స్వామివారు ముందుకు సాగారు. అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించి భక్తులు కోదండరాముడి కృపకు పాత్రులయ్యారు. కృష్ణుడి అలంకారంలో ఉన్నందున రామచంద్రుడు వెన్న కుండతో భక్తులకు దర్శనమిచ్చారు.ఏటా నవమి రోజు మధ్యాహ్నం నిర్వహించే కల్యాణం తాను చూడలేకపోతున్నానని బాధపడిన చంద్రుడికి శ్రీరాముడు మాటిచ్చాడని.. అందుకే ఒంటిమిట్టలో పున్నమి కాంతుల్లో కల్యాణం జరుగుతుందని కథనం.చంద్రవంశానికి చెందిన విజయనగరరాజులు తమ కులదైవానికి తృప్తికలిగేలా రాత్రిపేట కల్యాణం జరిపించే ఆచారాన్ని అనుసరిస్తున్నారని మరో కథనం. కారణాలు ఏమైనా కానీ ఇతర వైష్ణవ ఆలయాలకు భిన్నంగా ఒంటిమిట్టలో సీతారముల కల్యాణ వేడుక పున్నమి కాంతుల్లో జరగడం ప్రత్యేకం. సీతారామలక్ష్మణులు వనవాసానికి వెళ్లే దారిలో జాంబవంతుడు ఎదురయ్యాడు. అప్పటికి ఇంకా హనుమంతుడిని కలవలేదు రాముడు. మార్గ మధ్యలో ఓ కొండపై ఆశ్రమం నిర్మించి రామతారక మంత్రాన్ని జపిస్తూ తపస్సు ఆచిరిస్తూ కనిపించాడు జాంబవంతుడు. ఆ ఎదురుగా ఉన్న మరో గుట్టపై నుంచి కనిపించి వరాలు ప్రసాదించాడు శ్రీరాముడు. అప్పుడు రామభక్తితో సీతారామలక్ష్మణ మూర్తులను ఒకే శిలపై మలిచి ఇక్కడ ప్రతిష్టించాడు జాంబవంతుడు. ఎందుకే ఈ ప్రాంతాన్ని ఏకశిలా నగరం అని కూడా పిలుస్తారు. అందుకే ప్రతి రామాలయంలో ఉండే ఆంజనేయుడు ఇక్కడ కనిపించడు. ఈ క్షేత్రంలోనే పోతన భాగవతాన్ని అనువదించాడని చెబుతారు.ఇంకో కథనం ప్రకారం ఒంటిమిట్ట 1340లో అరణ్య ప్రాంతంగా ఉండేది. అక్కడ కేవలం మృకుండ మహర్షి ఆశ్రమం మాత్రమే ఉండేది. అక్కడికి వచ్చిన రాజా కంపరాయులుకు బోయ నాయకులైన ఒంటడు%-%మిట్టడు ఇద్దరూ అక్కడున్న రామతీర్థంలో నీటిని ఇచ్చి దాహం తీర్చారు. ఆ తర్వాత ఉపచారాలు చేశారు. అప్పటికే శిథిలమైన ఆ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అలా వారి కోరిక మేరకు రాజా కంపరాయలు ఆలయ అభివృద్ధితో పాటూ చెరువు నిర్మాణం కూడా తలపెట్టారు. ఆ బాధ్యతను ఒంటడు, మిట్టడుకి అప్పగించారు. వారిద్వారా అభివృద్ధి చెందిన ప్రాంతం కావడంతో ఒంటిమిట్ట అనే పేరొచ్చిందని కూడా చెబుతారు.

## కొత్త డీజీపీ ఎవరు...

**విజయవాడ, ఏప్రిల్ 10, పెన్ పవర్:** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఒకవైపు పాలనను సజావుగా ముందుకు తీసుకెళ్తూనే కీలక నియామకాలు చేపడుతోంది. అందులో భాగంగా త్వరలో రాష్ట్రానికి కొత్త డీజీపీని నియమించనుంది. అందుకు సంబంధించి కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత డిజిపి గా ఉన్న హరీష్ కుమార్ గుప్తా ఈ యాడాది ఆగస్టు 2న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో కొత్త డిజిపి ఎవరన్న చర్చ తెరమీదకి వస్తోంది. డీజీపీగా చాలామంది సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు వినిపిస్తున్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వ సిఫారసు మేరకు మాత్రమే డిజిపి ఎంపిక ఉంటుంది. ఓ 12 మంది సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్లు డీజీపీ పోస్ట్ కోసం పోటీ పడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.సీనియర్ ఐపీఎస్ అధికారులను డీజీపీలుగా ఎంపిక చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ జాబితాలో మాదిరెడ్డి ప్రతాప్ ఉన్నారు. ఆయన 1991 బ్యాచ్కు చెందిన ఐపీఎస్ అధికారి. ఆ తరువాత స్థానంలో పీఎస్ఆర్ ఆంజనేయులు ఉన్నారు. ఆయన 1992 బ్యాచ్ కు చెందిన అధికారి. అటు తరువాత రాజేంద్రనాథ్ రెడ్డి తో పాటు నలిని ప్రభాత్ కూడా ఉన్నారు. 1993 బ్యాచ్ కు చెందిన అధికారులు సైతం డీజీపీ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారు. మహేష్ దీక్షిత్, అమిత్ గార్గ్, పీవీ సునీల్ కుమార్, విశ్వజిత్, రవిశంకర్ అయ్యానార్, బాలసుబ్రమణ్యం, కృపా నందు త్రిపాటి ఉన్నారు. ఇందులో ఒకరికి డిజిపి పోస్ట్ ఖాయం.హరీష్ కుమార్ గుప్తా డిజిపి గా కొనసాగింపు ఉండదని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. అందుకే ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ 12 మందితో కూడిన సీనియర్ అధికారుల జాబితాను కేంద్ర ప్రభుత్వానికి పంపనుంది. అయితే కేవలం ముగ్గురు పేర్లనే ప్రతిపాదించనుంది. అందులో ఒక్కరిని కేంద్రం ఎంపిక చేయనుంది. వారే ఈ రాష్ట్రానికి కొత్త డిజిపి. అయితే గతంలో జగన్మోహన్ రెడ్డి సర్కార్ ఈ సాంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చింది అన్న విమర్శ ఉంది. ఎక్కడో జాబితాలో 12వ పేరుగా ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డిని తెచ్చి సుదీర్ఘకాలం డిజిపిగా బాధ్యతలు అప్పగించింది.అయితే చంద్రబాబు సర్కార్ మాత్రం మాదిరెడ్డి ప్రతాప్ పేరును పరిగణలోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన 1991 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి. 2026 జూలై 1న పదవీ విరమణ చేస్తారు. సమర్థవంతమైన అధికారిగా కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. మాదిరెడ్డి ప్రతాప్ విషయంలో సీఎం చంద్రబాబు సైతం సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

## ఇంటర్ లో ఎంబైపీసీ...

**విజయవాడ, ఏప్రిల్ 10, పెన్ పవర్:** టెన్త్ పూర్తిచేసుకొని ఇంటర్మీడియట్ లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇంటర్ లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ వంటి కోర్సులు ఇప్పటి వరకు ఏపీలో అందుబాటులో ఉన్నాయి. కానీ, ఈ విద్యా సంవత్సరం (2025-26) నుంచి ఆంధ్రప్రదేశ్ లో ఎంబైపీసీ గ్రూపు ఆప్షన్ ను ప్రభుత్వం తీసుకొచ్చింది.పదో తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థుల్లో సైన్స్, మెడిసిన్ పై ఆసక్తి ఉన్నవాళ్లు బైపీసీ గ్రూపును, గణితం, ఇంజనీరింగ్ విద్యపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఎంపీసీ గ్రూపును ఎంచుకుంటుంటారు. మ్యాథ్స్, బయాలజీ కలిపి చదవాలనుకుంటే అందుకు సంబంధించిన గ్రూపు ఎక్కువగా కాలేజీల్లో అందుబాటులో ఉండేది కాదు. దీంతో విద్యార్థులు ఎక్కువగా బైసీపీ, ఎంపీసీ గ్రూపుల్లోనే చేరుతూ ఇంటర్ తరువాత ఆ గ్రూపులకు సంబంధించిన విభాగాల్లోకి వెళ్తుంటారు. కానీ, సైన్స్ తోపాటు మ్యాథ్స్ పై ఆసక్తి ఉన్నవారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీలో కొత్తగా ఎంబైపీసీ గ్రూపును అందుబాటులోకి తెచ్చింది.ప్రస్తుతం ఎంపీసీ చదివితే.. ఇంటర్ తర్వాత దానికి తగ్గట్టుగా ఇంజినీరింగ్ వంటి కెరీర్ అవకాశాలే ఎంచుకునే వీలుంది. బైపీసీ చదివితే వైద్యం, ఫార్మసీ వంటి రంగాలవైపు వెళ్లవచ్చు. ఎంబైపీసీ చదివితే విద్యార్థులు గణితం, జీవశాస్త్రం రెండింటిలోనూ పట్టు పెంచుకుంటే ఇంటర్ తరువాత వారికి నచ్చిన విధంగా కెరీర్ ను మల్చుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు చెబుతున్నారు.ఎంబైపీసీ (మ్యాథ్స్, బయాలజీ, ఫిజిక్స్, కెమెస్ట్రీ) గ్రూపును ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీలకు వర్తింపజేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. విద్యార్థులకు ఇంటర్ తరువాత వారికి నచ్చి విధంగా కెరీర్ అవకాశాలను మెరుగుపర్చేందుకు ఎంబైపీసీ గ్రూపు ఆప్షన్ ను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఏపీ ఇంటర్ బోర్డు సెక్రటరీ కృతికా శుక్లా తెలిపారు. ఇంటర్ లో ఎంబైపీసీ గ్రూపు తీసుకోవటం ద్వారా జేఈఈ లేదా నీట్ లలో ఏదో ఒకటి.. లేదంటే రెండూ రాయొచ్చునని.. తద్వారా విద్యార్థులు ఇంటర్ తరువాత వారికి ఆసక్తికి తగ్గట్టుగా కెరీర్ మలచుకోవచ్చునని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.అయితే, ఎంబైపీసీ గ్రూపును అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. ఎన్ని కాలేజీల్లో ఈ గ్రూపును అమలు చేస్తారనేది స్పష్టత లేదని, అందుకు తగిన విధంగా ప్యాకల్టీలను సమకూర్చడం కూడా ముఖ్యమని.. లేదంటే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కొందరు విద్యావేత్తలను అభిప్రాయ పడుతున్నారు

# శని అంటే ఇదే కావొచ్చు..! ఓటమి నిరాశలో ఉన్న సంజు శాంసన్?కు భారీ జరిమానా




**హైదరాబాద్ పెన్ పవర్:** గుజరాత్ టైటాన్స్?తో జరిగిన మ్యాచులో ఓటమి పాలై నిరాశలో ఉన్న రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్?కు మరో బిగ్ షాక్ తగిలింది. ఈ మ్యాచులో స్లో ఓవర్ రేట్ కారణంగా ఆర్ఆర్ కెప్టెన్ సంజు శాంసన్?కు బీసీసీఐ రూ.24 లక్షల జరిమానా విధించింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 కింద ఫైన్ వేసినట్లు బీసీసీఐ స్పష్టం చేసింది. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్?కు ఇది రెండవ స్లో ఓవర్ రేటింగ్ ఫైన్. సంజు శాంసన్ గైర్హాజరీ సమయంలో రియాన్ పరాగ్ రాజస్థాన్ కెప్టెన్?గా వ్యవహరించిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలోనే చెన్నై సూపర్ కింగ్స్?తో జరిగిన మ్యాచులో స్లో ఓవర్ రేటింగ్ కారణంగా రియాన్ పరాగ్?కు బీసీసీఐ రూ.12 లక్షల జరిమానా విధించింది. ఇదే తరహా తప్పు రెండోసారి రిపీట్ కావడంతో ఐపీఎల్ నిబంధనల ప్రకారం.. కెప్టెన్ సంజు శాంసన్?కు రూ.24 లక్షల ఫైన్ వేసింది. అలాగే.. ఇంపాక్ట్ ప్లేయర్?తో సహా ప్లేయింగ్ లెవన్ ఆటగాళ్లకు కూడా రూ.6 లక్షల చొప్పున లేదా వారి వ్యక్తిగత మ్యాచ్ ఫీజులో 25% జరిమానా విధించింది.దీంతో ఈ సీజన్?లో స్లో ఓవర్ రేటింగ్ కారణంగా జరిమానా పడిన కెప్టెన్ల జాబితాలో శాంసన్ చేరాడు. శాంసన్ కంటే ముందు హార్దిక్ పాండ్యా (ముంబై ఇండియన్స్), రియాన్ పరాగ్ (రాజస్థాన్ రాయల్స్), రిషబ్ పంత్ (లక్నో సూపర్ జెయింట్స్), రజత్ పాటిదార్ (ఆర్సీబీ) ఈ సీజన్లో స్లో ఓవర్ రేటింగ్ కారణంగా జరిమానా ఎదుర్కొన్న కెప్టెన్లు. ఇక, ఈ మ్యాచు విషయానికి వస్తే.. అతిథ్య గుజరాత్ టైటాన్స్ విజయం సాధించింది. సొంతగడ్డపై ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన జీటీ.. 58 రన్స్ తేడాతో రాజస్థాన్ రాయల్స్ ను చిత్తు చేసి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. "ఐపీఎల్ 2025లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు సామ్సన్ స్లో ఓవర్ రేట్‌ను కొనసాగించినందుకు జరిమానా విధించబడింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం రాజస్థాన్?కు సీజన్‌లో ఇది రెండవ నేరం. కాబట్టి ఆర్ఆర్ కెప్టెన్ శాంసన్?కు కూ.24 లక్షల జరిమానా విధించబడింది. ఇంపాక్ట్ ప్లేయర్‌తో సహా ప్లేయింగ్ %శ×%లోని మిగిలిన ఆటగాళ్లకు రూ.6 లక్షలు లేదా వారి మ్యాచ్ ఫీజులో 25 శాతం ఏది తక్కువైతే అది జరిమానా విధించబడుతుంది' అని ఐపీఎల్ ఒక ప్రకటనలో పేర్కొంది.

**ఐపీఎల్ స్లో ఓవర్ రేటింగ్ నిబంధనలు:**

**మొదటిసారి రూ.12 లక్షలు**

జట్టు మొదటిసారి స్లో ఓవర్ రేట్ సమస్యను ఎదుర్కొంటే, బౌలింగ్ జట్టు కెప్టెన్ మాత్రమే రూ.12 లక్షల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఇతర ఆటగాళ్ళకు జరిమానా విధించరు.

**రెండోసారి రూ.24 లక్షలు**

ఒక సీజన్‌లో ఒక జట్టు రెండోసారి స్లో ఓవర్ రేట్ రిపీట్ చేస్తే, బౌలింగ్ జట్టు కెప్టెన్‌కు రూ. 24 లక్షలు మరియు ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్‌తో సహా జట్టులోని మిగిలిన ఆటగాళ్లకు రూ. 6 లక్షల చొప్పున జరిమానా లేదా వారి మ్యాచ్ ఫీజులో 25%, ఏది తక్కువైతే అది విధిస్తారు.

**మూడోసారి రూ.30 లక్షలు, నిషేధం**

ఒక సీజన్‌లో జట్టు మూడోసారి స్లో ఓవర్ రేట్ ఎదుర్కొంటే, బౌలింగ్ జట్టు కెప్టెన్‌కు రూ.30 లక్షల జరిమానా సహా ఒక మ్యాచ్ నిషేధం విధిస్తారు. అదనంగా, జట్టులోని మిగిలిన ఆటగాళ్లకు రూ. 12 లక్షల చొప్పున జరిమానా లేదా వారి మ్యాచ్ ఫీజులో 50%, ఏది తక్కువైతే అది విధిస్తారు.

# శ్రీవల్లి రష్మిక జోరు.. బిల్లీ జీన్ కింగ్ కప్ టెన్నిస్ టోర్నీలో ఇండియా తొలి గెలుపు

**హైదరాబాద్ పెన్ పవర్:** : హైదరాబాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక ముందుండి నడిపించడంతో బిల్లీ జీన్ కింగ్ కప్ టెన్నిస్ టోర్నమెంట్‌లో ఇండియా విమెన్స్ టీమ్ తొలి విజయం అందుకుంది. ఆసియా ఓసియానియా గ్రూప్-%-%1 మొదటి పోరులో న్యూజిలాండ్ చేతిలో పరాజయం నుంచి వెంటనే పుంజుకున్న ఇండియా బుధవారం జరిగిన రెండో మ్యాచ్‌లో 2%-%1తో థాయ్‌లాండ్‌పై ఉత్కంఠ విజయం సాధించింది.మెగా టోర్నీలో శ్రీవల్లి వరుసగా రెండో విక్టరీతో ఆకట్టుకుంది. ప్రపంచ 345 ర్యాంకర్ అయిన హైదరాబాదీ శ్రీవల్లి 6%-2, 6-%4తో తనకంటే ఎంతో మెరుగైన 170 ర్యాంకర్ లన్లానా తరారుడీపై సంచలన విజయంతో జట్టుకు 1%-%0తో ఆధిక్యం అందించింది. రెండో సింగిల్స్‌లో మరో తెలుగమ్మాయి యమలపల్లి సహజ 3%-6, 7-6 (7/3), 0-%1తో ఉన్న దశలో గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్ అయింది. దాంతో థాయ్‌లాండ్ 1%-%1తో స్కోరు సమం చేసింది. నిర్ణాయక డబుల్స్ మ్యాచ్‌లో అంకిత రైనా%-%ప్రార్థన తోంబరే 7%-6, 3-6, 10-%3తో సూపర్ టై బ్రేక్‌లో థాసపార్న్%-%ప్లిపుయెచ్‌ను ఓడించడంతో ఇండియా గెలిచింది. గురువారం జరిగే మ్యాచ్‌లో హాంకాంగ్‌తో ఇండియా పోటీ పడనుంది.




# ఆ ముగ్గురిని వదిలేసి ఆర్ఆర్ పెద్ద తప్పు చేసింది: రాజస్థాన్‌పై ఉతప్ప విమర్శలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్?ను రిటైన్ చేసుకోకపోవడంపై రాజస్థాన్ రాయల్స్ జట్టుపై టీమిండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప విమర్శలు గుప్పించాడు. ఐపీఎల్ 18లో భాగంగా ఏప్రిల్ 9న గుజరాత్ టైటాన్స్?తో జరిగిన మ్యాచులో రాజస్థాన్ ఓటమి పాలైంది. జీటీ విధించిన భారీ లక్ష్యాన్ని ఛేదించలేక ఆర్ఆర్ చేతులేత్తిసింది. ఈ మ్యాచ్ ఓటమి అనంతరం ఆర్ఆర్?ను టార్గెట్ చేసిన ఉతప్ప.. రాజస్థాన్ వేలం వ్యూహాన్ని ప్రశ్నించాడు. ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్?ను రిటైన్ చేసుకోకుండా మెగా వేలానికి వదిలేసి ఆర్ఆర్ తప్పు చేసింది. మ్యాచ్ ఫలితాలను తారుమూరు చేసే సత్తా ఉన్న బట్లర్ లాంటి ప్లేయర్?ను ఎలా వదులుకుంటారని ప్రశ్నించాడు. బట్లర్?తో పాటు టీమిండియా స్టార్ స్పిన్నర్స్ యుజ్వేంద్ర చాహల్, రవిచంద్రన్ అశ్విన్ వంటి పెద్ద స్టార్లను వదులుకుని ఆర్ఆర్ తగిన మూల్యం చెల్లించుకుంటుదన్నారు. రిటైన్షన్ పాలసీ, మెగా వేలంలో ఆర్ఆర్ తప్పు చేసిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జోస్ బట్లర్, అశ్విన్, చాహల్ వంటి ఆటగాళ్లను రిటైన్ చేసుకోకపోవడంతో ఆర్ఆర్ జట్టు సమతుల్యం దెబ్బ తిన్నదన్నారు. షిమ్రాన్ హెట్మైర్ ఒక్కడే ఆ జట్టులో చెప్పుకోదగ్గ విదేశీ బ్యాటర్.. అతడు గాయపడితే ఆర్ఆర్ పరిస్థితి ఏంటి అని ప్రశ్నించాడు. కాగా, మెగా వేలానికి ముందు రాజస్థాన్ తమ ఆరు రిటెన్షన్ స్లాట్‌లను ఉపయోగించుకున్న విషయం తెలిసిందే. కెప్టెన్ సంజు సామ్సన్ (18 కోట్లు), యశస్వి జైస్వాల్ (18 కోట్లు), రియాన్ పరాగ్ (14 కోట్లు), ధ్రువ్ జురెల్ (14 కోట్లు), షిమ్రాన్ హెట్మైర్ (11 కోట్లు), సందీప్ శర్మ (4 కోట్లు)లను నిలుపుకుంది.

# సూర్యతో విక్రమ్ పోటీకి దిగుతాడా?



నేహా మాలిక్ బ్లూ మినీ డ్రెస్‌లో మెరిసింది



ఎంతో కష్టపడి, ఎన్నో ఆశలు పెట్టుకుని సూర్య చేసిన భారీ పాన్ ఇండియన్ సినిమా కంగువా ఘోర పరాజయమైన సంగతి తెలిసిందే. కంగువా తర్వాత సూర్య, కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రెట్రో సినిమా చేస్తున్నాడు. రెట్రో పై సూర్యతో పాటూ ఆయన ఫ్యాన్స్ కూడా ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రెట్రో ప్రపంచ వ్యాప్తంగా మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది.అయితే రెట్రో కు పోటీగా కోలీవుడ్ నుంచి ఇప్పుడు మరో సినిమా కూడా రానుందని తెలుస్తోంది. గౌతమ్ మీనన్ దర్శకత్వంలో విక్రమ్ హీరోగా గతంలో ఎప్పుడో తెరకెక్కిన ధృవ నక్షత్రం సినిమా కూడా మే 1వ తేదీనే రిలీజ్ కానుందని, త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుందని కోలీవుడ్ లో గట్టిగా వార్తలు వినిపిస్తున్నాయి.కోలీవుడ్ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం, ధృవ నక్షత్రం సినిమాకు ఉన్న ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ అన్నీ క్లియర్ అయ్యా యని, సినిమాను మే 1న గ్రాండ్ గా థియేటర్లలోకి తీసుకురావాలని చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే ధృవ నక్షత్రం, రెట్రో రెండూ బాక్సాఫీస్ వద్ద పోటీ పడటం ఖాయం.అయితే సూర్య, విక్రమ్ గత పదేళ్లుగా బాక్సాఫీస్ వద్ద హిట్ అందుకున్నది లేదని, మార్కెట్ పరంగా ఇద్దరూ ఒకే పొజిషన్ లో ఉన్నారని నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు. వీరిద్దరి మధ్య పోటీ బాక్సాఫీస్ కలెక్షన్లపై పడుతుందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఈ రెండింటిలో రెట్రో మేకర్స్ తమ రిలీజ్ డేట్ ను ఎప్పుడో అనౌన్స్ చేశారని, అందుకే పోటీ నుంచి తప్పుకోవాలని ధృవ నక్షత్రం టీమ్ కు నెటిజన్లు సూచిస్తున్నారు.కోలీవుడ్ లో వార్తలైతే వినిపిస్తున్నాయి కానీ ధృవ నక్షత్రం రిలీజ్ పై ఎలాంటి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇప్పటివరకు రాలేదు. గతంలో కూడా ఈ సినిమా రిలీజ్ గురించి పలు వార్తలొచ్చాయి కానీ ఇప్పటివరకు ఆ సినిమా గురించి ఎలాంటి అప్డేట్ లేదు. ఈ నేపథ్య ంలో విక్రమ్ సినిమా నిజంగా మే 1న రిలీజై సూర్య సిని మాతో పోటీ పడు తుందా లేదా అనేది చూ డాల్సి ఉంది.



రకుల్ ప్రీత్ సింగ్ అద్భుతమైన బ్లాక్ అండ్ వైట్ ఫ్యాషన్ వీక్ ఫోటోలు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com